నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి వెబ్‌ఆప్షన్లు

వరంగల్, డిసెంబర్ 13: ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా సీట్లకు వెబ్‌కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈమేరకు మంగళవారం కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం మాప్ అప్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ యాజమాన్య కోటా సీట్లకు ఇప్పటికే రెండు విడతల కౌన్సెలింగ్ పూర్తి అయింది.

యాజమాన్యకోటాలో మిగిలిపోయిన ఖాళీలను ఈ మాప్ అప్ రౌండ్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈనెల 14న బుధవారం మధ్యాహ్నం 2 గంటల వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసుకోవాలి. అర్హత నిబంధనలు ఇతర వివరాలకు చిచిచి.ఐజెఖీజఉఊా.ఽఇఒంఔఉంఔం.ఊాఎ.ఎఔ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు సూచించాయి.

హైదరాబాద్ బుధవారం 14-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 96 పేజీలు:6 వెల: రూ.1/-

రహదారులపై ప్రమాదాలపై సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం

న్యూ ఢిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):రహదారులపై జరుగుతున్న అనేక ప్రమాదాలపై భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) సంచలన నిర్ణయం తీసుకుంది. రహదారులు మరియు జాతీయ రహదారులపై అదేవిధంగా వంతెనలపై ఎలాంటి దాన్యం ఆరబోసిన సంబంధిత రైతుపై కేసు నమోదు చేయడంతో పాటు పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుంది.సంబంధిత శాఖ ఈ జరిమానా విధిస్తుంది.ఈ నేపథ్యంలో ఈ ఆరపోసినధాన్యం వల్ల రోడ్డు ప్రమాదంలో వాహనదారులు ప్రమాదవశాత్తు మరణించిన.శాశ్వత అంగవైకల్యమైన. వాహనానికి సంబంధించిన బీమా డబ్బులు బాధిత వ్యక్తులకు అందజేయబడవు. ప్రమాదానికి కారకుడైన ధాన్యం ఆరబోసిన రైతు నుండి 10 లక్షల నుండి 20 లక్షల వరకు ఆస్తి జప్తి చేసి బాధిత ప్రమాద వ్యక్తులకు అందజేస్తారు.అన్నదాతలు ఇలాంటి ఇబ్బందులు కలిగే సంఘటనలకు కారణమైన రహదారులు జాతీయ రహదారులపై దాన్యం ఆరపోయకుండా జాగ్రత్తగా ఉండాలని భారత అత్యున్నత ధర్మాసనం అన్నదాతలకు సూచించింది.అదేవిధంగా సంబంధిత శాఖ అధికారులకు ఈ సంఘటనలు తీవ్రమైన పరిణామాలని వీటిపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమని అధికారులను మందలించింది"

సేవా సంస్థలు ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు సేవలు అందించాలి

హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సేవా సంస్థలు ఉచిత వైద్య శిబిరాలతో పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో సేవలు చేయాలని మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షులు కేబి శ్రీధర్ మరియు దాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ సీఈఓ డాక్టర్ కే శ్రీనివాసరెడ్డి సేవా సంస్థలకు సంయుక్తంగా పిలుపునిచ్చారు.మాతృదేవో భవ సత్సంగ్ అధ్యక్షులు కేబి శ్రీధర్ సాయిసేవా సంస్థ అధ్యక్షులు కె ఎస్ ఎన్ రాజు, సీతాదేవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విజయదేవి మరియు సంఘ సేవకుడు సుమంత్ సంయుక్తంగా హైదరాబాదులోని మణికొండలోని అల్కాపూర్ టౌన్షిప్ లో గల ధాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ ని సందర్శించారు. ఈ సందర్భంగా మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షులు కె. బి శ్రీధర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు ఉచిత వైద్య శిబిరాల సేవకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు కరోనా టైంలో ధాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ సీఈవో డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి ఎన్నో ఉచిత శిబిరాల నిర్వహించినందుకు గాను గౌరవ డాక్టరేట్ లభించినందుకు హర్ష నీయమన్నారు త్వరలోనే మాతృదేవో భవ సత్సంగ్ మరియు ధాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా కే శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ , కె ఎస్ ఎన్ రాజు, విజయ దేవి లను ఘనంగా సత్కరించి ఉచిత వైద్య శి బిరాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు న్యూఢిల్లీలోని ఆది లీలా ఫౌండేషన్ తో కలిసి వివిధ రాష్ట్రాల్లో కూడా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు.

కేసీఆర్ కృషి వల్ల తెలంగాణలో మత్స్య సంపద పెరిగింది

మెదక్, డిసెంబర్ 13 నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల తెలంగాణలో మత్స్య సంపద పెరిగిందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ మండలం రాయిన్ పల్లి ప్రాజెక్టులో 2.90 లక్షల చేప పిల్లలు ఎమ్మెల్యే మత్స్యశాఖ అధికారిని రజినితో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మత్స్య సంపద అంటే ఆంధ్ర ప్రాంతానికి మాత్రమే పరిమితమై ఉండేదని కానీ నేడు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మత్స్య సంపదకు నిలయంగా మారిందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు మరమ్మత్తులు చేసుకొని సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని పద్మా దేవేందర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో ఐదు కోట్ల చేప పిల్లలను ఉచితంగా చెరువులలో వదలడం జరిగిందని, అందులో మెదక్ నియోజకవర్గానికి సంబంధించి ఒక కోటి 80 లక్షల చేప పిల్లలను వేయడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరం రొయ్యలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. మత్స్యకారులు ఆర్థికంగా అన్ని విధాలుగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

చరిత్రలో నేటినిజం



(డిసెంబర్ 14 రాజ్‌కపూర్ జయంతి..

-రాధశ్రీ

సెల్:9494481210

నేడు బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

-ముహూర్తం మధ్యాహ్నం 12:47 గంటలకు

-మొదట కేసీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించానున్న కేసీఆర్

-పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన నాయకులు

న్యూఢిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ కేంద్ర కార్యాలయాన్ని రేపు మధ్యాహ్నం 12:47 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు. కేంద్ర కార్యాలయంలో మొదట కేసీఆర్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవం చేసి, కేసీఆర్ తన గదిలో కూర్చుంటారు. ఈ విషయాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు.బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవానికి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన రైతు నాయకులు, ప్రముఖ రాజకీయ నాయకులు హాజరు కాబోతున్నారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి కూడా హాజరు కానున్నారు. యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా హాజరయ్యే అవకాశం ఉందన్నారు. కేసీఆర్‌తో భావసారూప్యం కలిగిన జాతీయ నాయకులను ఆహ్వానించామని చెప్పారు.దేశం సుభిక్షంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ విజయవంతం కావాలని కాంక్షిస్తూ ఢిల్లీలో రాజశ్యామల యాగం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇవాళ ఉదయం 11 గంటలకు 12 మంది ఋత్విక్కులు గణపతి పూజతో రాజశ్యామల యాగానికి శ్రీకారం చుట్టారు. యాగ నిర్వహణ కోసం వారు సోమవారమే ఢిల్లీకి చేరుకున్నారు. ఇవాళ పుణ్యహవాచనం, యాగశాల ప్రవేశం, చండీ పారాయణం, మూలమంత్ర జపాలు నిర్వహించనున్నారు. రేపు (బుధవారం) నవ చండీహోమం, రాజశ్యామల హోమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. శృంగేరిపీఠం గోపీకృష్ణశర్మ, ఫణి శశాంకశర్మ ఆధ్వర్యంలో యాగాలు జరుగుతున్నాయి.

తెలంగాణలో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టనున్న డైఫుకు

హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్): : తెలంగాణలో జపనీస్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లోని చందనవెల్లిలో డైఫుకు ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. రూ. 450 కోట్లతో యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. సుమారు 800 మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పించనుంది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఆటోమేటెడ్ స్టోరేజ్ సిస్టమ్స్, కన్వేయర్లు సహా ఆటోమేటిక్ స్టార్టర్స్ వంటి పరికరాలను ఈ సంస్థ తయారు చేస్తోంది. 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ పెంచి అత్యాధునిక పరిశ్రమను స్థాపించనుంది. మొదటి దశ విస్తరణ కోసం రూ. 200 కోట్ల ప్రణాళికాబద్ధమైన పెట్టుబడికి ప్రణాళికలు రూపొందించింది. రాబోయే 18 నెలల్లో నూతన పరిశ్రమను ప్రారంభించాలనే యోచనలో ఉంది.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. కరోనా తర్వాత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం సంతోషంగా ఉందన్నారు. అనేక మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. జపాన్ అద్భుతమైన టెక్నాలజీ ఉపయోగించుకొని ముందుకు వెళుతుందన్నారు. దండు ఫైలారంలో అతిపెద్ద పారిశ్రామిక పార్కు తీసుకొచ్చామన్నారు.ఇండియాలో తమ ఉత్పత్తుల తయారు వేగవంతం చేస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గరిమెళ్ల స్పష్టం చేశారు. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ సామర్థ్యంతో ఉత్పత్తులు చేస్తామని ప్రకటించారు. మంత్రి కేటీఆర్ తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ అని కొనియాడారు. చందనవెల్లిలో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.

అవయవదానం కోసం.. అవసరమైతే కుటుంబ సభ్యులతో నేనే మాట్లాడుతా : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 13: పిల్లల్లో జన్యులోపాల నివారణకు ముందస్తు పరీక్షలు చేయాల్సిన అవసరం ఉన్నదని వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేయాలని, నివేదిక ఇవ్వాలని నిమ్స్ జెనిటిక్స్ విభాగం, మెటర్నల్ హెల్త్ జేడీని ఆదేశించారు. బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారణ అయిన సందర్భాల్లో అవయవదానం చేసేలా కుటుంబ సభ్యులకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే తానే స్వయంగా మాట్లాడి ఒప్పించేందుకు సిద్ధమని మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు.

నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రుల పనితీరుపై మంగళవారం ఆయన హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీ నుంచి ఆన్‌లైన్‌లో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ అన్ని విధాలా సహకారం అందిస్తున్నారని, అడిగినవన్నీ ఇస్తున్నారని గుర్తు చేశారు. కేసీఆర్ నమ్మకం వమ్ము కాకుండా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఓపీ పెరుగుదలకు అనుగుణంగా కౌంటర్లు పెంచాలని సూచించారు. అవయవదానంపై అవగాహన పెంచాలని సూచించారు. బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్, అవయవ మార్పిడి శస్త్ర చికిత్సల సంఖ్య పెరగాలని చెప్పారు.

నిమ్స్ అధ్యర్యంలో వివిధ జిల్లాల్లో ఉన్న డయాలసిస్ సెంటర్లను మానిటరింగ్ చేయాలని, ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన 300 పడకల బ్లాక్‌ను మరో వారం రోజుల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ బ్లాక్ అందుబాటులోకి వస్తే దవాఖానలో క్యాన్సర్ చికిత్సకు 750 పడకలు అందుబాటులో ఉంటాయన్నారు. మొబైల్ స్క్రీనింగ్ బస్ ద్వారా నిర్వహించే క్యాంపుల సంఖ్య పెంచాలని, మారుమూల ప్రాంతాల్లోనూ పరీక్షలు చేయాలన్నారు. పాలియేటివ్ సేవల గురించి అవగాహన కల్పించి, ఎకువ మందికి సేవలు అందేలా చూడాలని సూచించారు. రోగులు, సహాయకులతో సెక్యూరిటీ, నాలుగో తరగతి ఉద్యోగులు గౌరవంగా మెలగాలని హరీశ్‌రావు సూచించారు.

పార్లమెంట్లో మహిళా బిల్లు పెట్టాలి -బిసి మహిళా సంఘాల డిమాండ్

హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పార్లమెంట్లో మహిళా బిల్లు పెట్టాలని బిసి మహిలా సంఘాల కోర్ కమిటి సమావేశం ముఖ్ఖ ఖంటం తో డిమాండ్ చేసింది.మంగళవారం విద్యానగర్ లోని బిసిభవన్ లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వినర్ బిళ్ళ దీపిక అధ్యక్షతన కోర్ కమిటి సమావేశం జరిగింది.ఈ సమావేశం లో జి.అనురాధ గౌడ్,మంజుల దేవి,వాణి రెడ్డి,ఎస్ సుజాత గౌడ్,పల శ్రిదవి,పి.తారా ,డి. విశాలా,కే. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. త్వరలో బిసి మహిళా సంఘాల విస్తృత స్థాయి సమావీశాన్ని నిర్వహించి బవిషత్ కార్యాచరణను రూపొందించాలని సమావేశం లో నిర్ణయించారు.

బీఆర్ఎస్‌తో బీజేపీ బ్రెయిన్ డ్యామేజ్ : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, డిసెంబర్ 13:టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం మీడియాతో చిట్ చాట్ చేశారు. బీఆర్ఎస్ వల్ల బీజేపీ బ్రెయిన్ డ్యామేజ్ అయిందని కవిత పేర్కొన్నారు. మోదీనేమో మమతా బెనర్జీని, బండి సంజయేమో తనను అవహేళన చేశారు.

బెంగాల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పారు. తెలంగాణ ప్రజలు కూడా బీజేపీకి బుద్ధి చెప్తారు. యాగాలు చేయడం కేసీఆర్‌కు కొత్త కాదు. భారత రాష్ట్ర సమితికి దైవశక్తి అవసరం. కాబట్టే యాగాలు చేస్తున్నాం. రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌లో చాలా రాష్ట్రాల నుంచి చేరికలు ఉంటాయని కవిత స్పష్టం చేశారు.

నిర్మల సీతారామన్‌పై ఫైర్..

నిర్మలా సీతారామన్ వీక్ హిందీ గురించి కాకుండా వీక్ రూపి గురించి స్పందిస్తే మంచిదని కవిత అన్నారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకుండా నిర్మల అడ్డుకుంటున్నారు. భాషపై దృష్టి కాకుండా ప్రజల సమస్యపై మా దృష్టి. బీజేపీ కూడా ప్రజల సమస్యపై దృష్టి పెట్టాలి అని సూచించారు.

బీజేపీ వ్యతిరేక కూటములను ఏకం చేస్తాం..

భారత్ జాగృతి ద్వారా దేశ వ్యాప్తంగా కార్యక్రమాలు అమలు చేస్తాం అని కవిత ప్రకటించారు. రాష్ట్రంలో తెలంగాణ జాగృతి కొనసాగుతోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి బీఆర్ఎస్ ప్రత్యామ్నాయం కాబోతోంది. బీజేపీ వ్యతిరేక కూటములను ఏకం చేస్తాం. ఇతర రాష్ట్రాల్లో అక్కడి పరిస్థితులను బట్టి వ్యూహాలు ఖరారు చేస్తాం అని స్పష్టం చేశారు.

బండి సంజయ్ బతుకమ్మను కూడా అవమానించారు..

బండి సంజయ్ తన పదవికి మచ్చ తెచ్చే విధంగా మాట్లాడుతున్నారు. మహిళలను అవహేళన చేసే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. సరైన సమయంలో ప్రజలు బీజేపీకి సమాధానం చెబుతారు. బండి సంజయ్ మాటలు బాధ కలిగిస్తున్నాయి. ఆయన బతుకమ్మను కూడా అవమానించారు అని కవిత పేర్కొన్నారు.

ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని పరిశీలించిన సీఎం కేసీఆర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13జాతీయ రాజకయాల్లో క్రియాశీల పాత్ర పోషించడమే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో తొలి అడుగు పెట్టేందుకు శరవేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఢిల్లీలోని సర్దార్ పటేల్ రోడ్డులో ఈనెల 14వ తేదీన బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభం కానుంది. ఢిల్లీలోని బీఆర్ఎస్ ఆఫీసు పనులను సీఎం కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, అధికారులు తాజాగా పరిశీలించారు. కార్యాలయాన్ని పరిశీలించిన కేసీఆర్.. పలు సూచనలు చేశారు. యాగం, పూజలు జరుగుతున్న ప్రదేశాలను కేసీఆర్ సందర్శించారు. అనంతరం సర్దార్ పటేల్ మార్గ్ నుంచి వసంత్ విహార్‌కు వెళ్లారు సీఎం. అక్కడ నిర్మాణంలో ఉన్న బీఆర్ఎస్ భవనాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పరిశీలించారు. అన్ని ఫ్లోర్లను కలియ తిరిగిన కేసీఆర్ పలు సూచనలు చేశారు.

సేవా సంస్థలు ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు సేవలు అందించాలి

హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సేవా సంస్థలు ఉచిత వైద్య శిబిరాలతో పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో సేవలు చేయాలని మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షులు కేబి శ్రీధర్ మరియు దాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ సీఈఓ డాక్టర్ కే శ్రీనివాసరెడ్డి సేవా సంస్థలకు సంయుక్తంగా పిలుపునిచ్చారు.మాతృదేవో భవ సత్సంగ్ అధ్యక్షులు కేబి శ్రీధర్ సాయిసేవా సంస్థ అధ్యక్షులు కె ఎస్ ఎన్ రాజు, సీతాదేవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విజయదేవి మరియు సంఘ సేవకుడు సుమంత్ సంయుక్తంగా హైదరాబాదులోని మణికొండలోని అల్కాపూర్ టౌన్షిప్ లో గల ధాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ ని సందర్శించారు. ఈ సందర్భంగా మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షులు కె. బి శ్రీధర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు ఉచిత వైద్య శిబిరాల సేవకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు కరోనా టైంలో ధాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ సీఈవో డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి ఎన్నో ఉచిత శిబిరాల నిర్వహించినందుకు గాను గౌరవ డాక్టరేట్ లభించినందుకు హర్ష నీయమన్నారు త్వరలోనే మాతృదేవో భవ సత్సంగ్ మరియు ధాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ సందర్భంగా కే శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ , కె ఎస్ ఎన్ రాజు, విజయ దేవి లను ఘనంగా సత్కరించి ఉచిత వైద్య శి బిరాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు న్యూఢిల్లీలోని ఆది లీలా ఫౌండేషన్ తో కలిసి వివిధ రాష్ట్రాల్లో కూడా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు.

షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు రూ.10,09,511 కోట్ల మాఫీ

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు కీలక విషయాన్ని వెల్లడించారు. గత 5 ఆర్థిక సంవత్సరాల్లో భారతీయ బ్యాంకులు మొత్తం రూ.10.09 లక్షల కోట్ల విలువైన మొండి పద్దులను మాఫీ చేశాయని తెలిపారు. మాఫీ కారణంగా సంబంధిత బ్యాంకుల బ్యాలెన్స్ షీటు నుంచి నిరర్థక ఆస్తులను తొలగించినట్టు వెల్లడించారు.

ఓ రాజ్యసభ ఎంపీ అడిగిన ప్రశ్నకు సీతారామన్ ఈ మేరకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు." ఆర్బీఐ మార్గదర్శకాలు, బ్యాంకుల బోర్డుల నిర్ణయాలకు అనుగుణంగా బ్యాలెన్స్ షీటు క్లియరెన్స్, పన్ను ప్రయోజనాలు, మూలధనానికి వీలుగా రెగ్యులర్ కసరత్తులో భాగంగా బ్యాంకులు ఎన్‌పీఏలను రద్దు చేశాయి. ఆర్బీఐ నుంచి అందిన సమాచారం ప్రకారం.. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు గత ఐదేళ్లలో రూ.10,09,511 కోట్ల మొత్తాన్ని మాఫీ చేశాయి" అని సీతారామన్ వెల్లడించారు.

హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్, డిసెంబర్ 13:రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.

గత నాలుగైదు రోజుల నుంచి నగర వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్న సంగతి తెలిసిందే.

ఆదివారం రాత్రి, సోమ, మంగళవారాల్లో తెల్లవారుజామున వర్షం కురిసింది. మరోసారి మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి భాగ్యనగరం తడిసి ముద్దయింది. మధ్యాహ్నం సమయంలో ఎండ దంచికొట్టింది.

నాంపల్లి, కోఠి, అబిడ్స్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, మాదాపూర్, మెహిదీపట్నం, లంగర్ హౌజ్, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఫలక్‌నూమా, చార్మినార్, నాచారం, తార్నాక, హబ్సిగూడ, రాంనగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, ముషీరాబాద్, సికింద్రాబాద్, ప్యారడైజ్, బేగంపేట్, సనత్ నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది.

వర్షం కారణంగా హైదరాబాద్ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో పోలీసులు క్రమబద్ధీకరించారు. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది.

తలసరి శక్తి వినియోగమే అభివృద్ధికి గీటు రాయి

(14 డిసెంబర్ "జాతీయ శక్తి పరిరక్షణ దినం" సందర్భంగా)

ప్రపంచాన్ని నడిపే సాధనం ఇంధనం (శక్తి) మాత్రమే. శక్తిని ఉత్పత్తి చేయడం కాని, నాశనం చేయడం కావి అసాధ్యమే. అయినా శక్తిని ఒక రూపం నుంచి మరొక రూపంలోకి మాత్రమే మార్చవచ్చని సైన్స్ మౌళిక సూత్రీకరణ చేసింది. బొగ్గు దహనంలో ఉష్ణం, ఉష్ణంతో నీరు మరిగి ఆవిరి కావడం, ఆవిరితో టర్బైన్లు తిరగడం, టర్బైన్లు కదలడంతో విద్యుత్తు జననం, విద్యుత్తుతో బల్బులు వెలగడం, యంత్రాలు నడవడం మనకు తెలుసు. విద్యుచ్ఛక్తి, యాంత్రిక శక్తి, రసాయన శక్తి, ఉష్ణశక్తి, స్థితిశక్తి, గతిశక్తి లాంటి పలు రూపాల్లో ఉన్న శక్తిని ఒక రూపం నుంచి మరో రూపంలోకి సులభంగానే మార్చవచ్చు.

సాంప్రదాయ, సాంప్రదాయేతర శక్తి వనరులు:

దహన క్రియలో మండి ఉష్ణశక్తిని విడుదల చేసే సంప్రదాయ శిలాజ ఇంధనాలలో వాయు (యల్‌పిజీ), ద్రవ (పెట్రోల్), ఘన (బొగ్గు/వంట చెరుకు) ఇంధనాలు లాంటి తరిగే ఇంధనాలతో పర్యావరణ కాలుష్యం అధికంగా నమోదు అవుతున్నది. సౌర, పవన, అలల శక్తి వనరులను సంప్రదాయేతర, తరగని, పునరుత్పాదక ఇంధనాలుగా వ్యవహరిస్తారు. తరిగే ఇంధనాల వినియోగంతో గాలి కాలుష్యం, పర్యావరణ/వాతావరణ ప్రతికూల మార్పులు, ప్రకృతి దుర్వినియోగం లాంటివి కలుగుతాయి. సంప్రదాయ ఇంధనాల వినియోగంతో వాటి లభ్యత తగ్గుతూ, కార్బన్ ఉద్గారాలు పెరుగుతాయి. తరగని సంప్రదాయేతర ఇంధనాల వినియోగంతో భూగ్రహం ఉన్నంతకాలం వాటి కొరత అసలే ఉండదు. ఇలాంటి పునరుత్పాదక ఇంధనాలు దేశాభివృద్ధిలో అత్యంత ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి. ఇలాంటి పర్యావరణ హిత తరగని ఇంధనాలే భవిష్యత్తు ఆశారూపాలుగా నిలుస్తున్నాయి. ఇంధనాల విచ్చలవిడి వాడకాన్ని తగ్గించడం, ఇంధన పొదుపు మార్గాలను వివరించడం, ప్రజారవాణను ఆశ్రయించడం లాంటి తగు జాగ్రత్తలను సామాన్య జనానికి, విద్యార్థిలోకానికి, ఇంధన వినియోగదారులకు వివరించడానికి ప్రతి ఏట 14 డిసెంబర్‌న "జాతీయ శక్తి పరిరక్షణ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

శక్తి తలసరి వినియోగం:

ప్రపంచ జనాభాలో 18 శాతం ఉన్న భారతంలో ప్రపంచ శక్తి వినియోగంలో 6 శాతం మాత్రమే అని తెలుస్తున్నది. దేశ ప్రగతిని శక్తి తలసరి వినియోగం ఆధారంగా నిర్ణయించే ఆధునిక డిజిటల్ యుగంలో ప్రపంచ మానవాళి ఉన్నది. పేద దేశాల్లో శక్తి తలసరి వినియోగం అతి తక్కువగా ఉండడం, ధనిక దేశాల్లో అత్యధికంగా ఉండడం సహజంగా కనిపిస్తుంది. చైనా, అమెరికా, రష్యా, ఇండియా, జపాన్, కెనడా, యూకె లాంటి దేశాలు అధిక విద్యుత్తును వినియోగిస్తున్నాయి. శక్తి తలసరి వినియోగంలో అగ్రభాగాన ఐస్‌లాండ్ (53,832 కెడబ్ల్యూహెచ్), కెనడా (15,438), అమెరికా (13,098), ఆస్ట్రేలియా (10,071), జపాన్ (8,010), చైనా (4,906 కెడబ్ల్యూహెచ్)లు నమోదైనాయి. ఇండియాలో తలసరి శక్తి వినియోగం 1208 కెడబ్ల్యూహెచ్ మాత్రమే నమోదైంది. భారత్‌లో 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల శక్తి తలసరి వినియోగం జాతీయ సగటు కన్న తక్కువగా, 19 రాష్ట్రాల్లో అధికంగా నమోదు అవుతున్నాయి. అత్యధిక తలసరి వినియోగం దాద్రా, నగర్ హవేలి 15,517 కెడబ్ల్యూహెచ్‌తో తొలి స్థానంలో ఉండగా, బీహార్‌లో కనిష్టంగా 332 కెడబ్ల్యూహెచ్ మాత్రమే ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో 1,319, తెలంగాణలో 1,551 కెడబ్ల్యూహెచ్ తలసరి వినియోగం గమనించబడింది. ఇండియాలో 74 శాతం శక్తిని పారిశ్రామిక, వ్యవసాయరంగాలు మాత్రమే వినియోగిస్తుండగా, తరువాత 3వ స్థానంలో గృహ వినియోగం ఉందని తెలుస్తున్నది.

విద్యుత్తు వాహనాలే ప్రత్యామ్నాయమా?!

ప్రపంచ కార్ల మార్కెట్‌లో 5వ స్థానంలో ఉన్న ఇండియా మె?దటి మూడు స్థానాల్లో చేరడానికి ఎంతో సమయం పట్టదని, 2030 నాటికి దాదాపు 40 కోట్ల కార్లు వినియోగంలో ఉంటాయని తేలుతున్నది. కార్లు, ఇతర వాహనాల వినియోగం పెరుగుట వల్ల ఇంధన ఉపయోగం, రవాణ రద్దీ, రోడ్ల వసతుల కొరత, గాలి కాలుష్యం, నగరాల్లో కాలుష్య మబ్బులు కమ్మడం లాంటి పలు అనర్థాలు తప్పనిసరి జరుగుతున్నాయి. నడక, ప్రజా రవాణ, సైక్లింగ్, రైలు మార్గాలు, రోడ్ల విస్తరణతో పాటు 'పర్యావరణ హిత కార్లు' సత్వరమే రావలసి ఉంది. శిలాజ చమురు ఇంధన వాహనాలకు నెమ్మదిగా చరమగీతం పాడుతూ, విద్యుత్తు కార్లు ప్రవేశించాల్సి ఉంది. 2030 నాటికి కనీసం 30 శాతం విద్యుత్తు వాహనాలు రానున్నాయని, వీటి వినియోగం పెరుగుతూ, చమురు వాహనాల ఉపయోగం తగ్గినపుడు మనం ఆశించిన కాలుష్య మబ్బులు వేగంగా తొలగి పోయే మంచి రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలుస్తున్నది. 2020లో విద్యుత్తు కార్ల అమ్మకాలు 2.1 మిలియన్లకు చేరాయని, నేడు విద్యుత్తు కార్ల అమ్మకాలు 2 శాతం ఉండడం శుభ సూచకమనే చెప్పాలి. విద్యుత్తు వాహనాల వినియోగం వాటి స్టోరేజ్ బ్యాటరీల లభ్యత మీదనే ఆధారపడి ఉంటాయి. వాహన స్టోరేజి బ్యాటరీలు ఇండియాలో తయారు కాని కారణంగా విదేశాల నుంచి దిగుబడి చేసుకోవలసి వస్తున్నది. 2021లో ఇండియా 1 బిలియన్ డాలర్ల విలువైన లిథియం బ్యాటరీలను దిగుబడి చేసుకుంది. విద్యుత్తు వాహనాల వినియోగాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం ఫేమ్-2 ఫథకం కింద రూ: 10,000 కోట్లు, పియల్ఐ బ్యాటరీ సెల్స్ పథకం కింద రూ: 18,100 కోట్లు, పియల్ఐ ఆటోమోటివ్ విడిభాగాల పథకానికి రూ: 25,938 కోట్లు వెచ్చిస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వాములు చమురు వాహనాల వాడకాన్ని తగిస్తూ, విద్యుత్తు వాహనాల వినియోగం పెంచితే పర్యావరణానికి, వాహనదారుల ఖర్చులకు కల్లెం పడుతుంది.

శక్తి పొదుపు మార్గాలు:

నిత్యజీవితంలో శక్తి వనరులను కనిష్టంగా వాడడం, కార్యదక్షత అధికంగా ఉన్న వాహనాలను వినియోగించడం, విద్యుత్తు వాహనాల వాడకాన్ని పెంచడం, ప్రజారవాణ వ్యవస్థను పటిష్ట పరచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం, పర్యావరణహిత ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, సంప్రదాయేతర శక్తి ఉత్పత్తిని పెంచడం, సియఫ్‌యల్/యల్‌ఈడి బల్బుల వాడకం, స్మార్ట్ పవర్ సిస్టమ్స్/ప్రోగ్రామబుల్ థర్మోస్టాట్స్ వాడడం, ఎఫిషియంట్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వాడడం, శక్తి వృధాను అరికట్టడం, గీజర్ల వాడకాన్ని తగ్గించడం, ఉష్ణబంధక/లీక్ ప్రూఫ్ నిర్మాణాలు చేపట్టడం, హెచ్‌విఏసి ఎనర్జీ స్టార్ అప్‌గ్రేడెడ్ ఉపకరణాలను వాడడం లాంటి చర్యలు/జాగ్రత్తలు మాత్రమే ఆరోగ్యకర భవిష్యత్తుకు పునాదులని భావిద్దాం. కనిష్ట శక్తి వినియోగంతో బిల్లుల ఖర్చు తగ్గడం, జాతీయ శక్తి కొరత సమస్య తీవ్రత తగ్గడం, ఫారిన్ ఎక్స్ఛేంజ్ సమస్యను తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని కట్టడి చేయడం వంటి అంశాల్లో జాగ్రత్త పడాలి. ఇంధన వాడకాన్ని తగ్గించడానికి సైక్లింగ్, ప్రజా రవాణలను వాడడం అలవాటు చేసుకోవాలి. శిలాజ ఇంధన వాహనాలకు బదులు ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగం భవిష్యత్తు ఆశాకిరణంగా తోస్తున్నది. ఇంట్లో/కార్యాలయాల్లో అనవసరంగా బల్బులు, ఫ్యాన్లు, ఏసిలు (24-26 డిగ్రీలు), గీజర్లు, టివీలు, ఐరన్ బాక్సుల వాడకాన్ని ప్రతి ఒక్కరు భాధ్యతగల పౌరుల వలె కట్టడి చేయాలి. కార్యాలయ, ఇంటి పైకప్పుల్లో సౌరశక్తి ఉత్పత్తి ఏర్పాట్లు తప్పనిసరి చేయాలి. సౌరశక్తితో వీధి దీపాల వాడకం ఉండేలా చూసుకోవాలి. పవన, అలల శక్తి ఉత్పత్తులను పెంచడాన్ని ప్రోత్సహించాలి. స్వంత డబ్బును మితంగా వాడినట్లు, మన గృహాల్లో విద్యుత్తును కూడా పరిమితంగా వినియోగించాలి.

సంప్రదాయ శిలాజ ఇంధనాల వినియోగంతో కార్బన్ ఉద్గారాల సమస్య ఉత్పన్నం అవుతుందని గమనించాలి. శక్తిని వ్యర్థం చేయడం నేర సమానమనే సద్భావనలు విస్తరించాలి. శక్తి వినియోగ బానిసలుగా మారుతున్న ప్రపంచ మానవాళి రాబోయే రోజుల్లో శక్తి కొరతను ఎదుర్కోవచ్చని హెచ్చరిస్తున్నారు. జాతి అపూర్వ అమూల్య సంపద శక్తి మాత్రమే అని గమనించాలి. శక్తిని మితంగా వాడే పౌరులే అసలైన దేశభక్తులని, శక్తిని ఆదా చేయడం అలవాటు చేసుకొని, రేపటి అవిచ్ఛిన్న వెలుగులకు పునాదులు వేద్దాం. శక్తిని తెలివిగా వాడుకుంటూ, చురుకైన దేశ పౌరులమని నిరూపించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నా శాఖలో ఆయన తలదూర్చడం ఏమిటి ?

-మంత్రులు కొప్పుల, తలసానిల మధ్య కోల్డ్ వార్

హైదరాబాద్ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); మంత్రులు కొప్పుల, తలసానిల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. తన శాఖలో తలసాని జోక్యం ఎక్కువైందని కొప్పుల గుర్రుగా ఉన్నట్టు సమాచారం. ఇది ఒకసారి కాదని, రెగ్యూలర్‌గా జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం ఏటా మైనారిటీ డిపార్ట్‌మెంట్ నుంచి క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నది. ఇందుకు నిధులు విడుదల చేసి హైదరాబాద్‌లో పెద్దఎత్తున్న డిన్నర్ ఏర్పాటు చేస్తుంది.

ప్రస్తుతం మైనారిటీ శాఖ ఈశ్వర్ పరిధిలో ఉన్నది. క్రిస్మస్ వేడుకల నిర్వహణ, ఆ వర్గం వారితో సమావేశాలు ఆయనే నిర్వహించాలి. కానీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ క్రిస్మస్ వేడుకులపై రివ్యూలు నిర్వహిస్తున్నారు.

తాజా గా ఈనెల 15న సంక్షేమ భవన్‌లో మీటింగ్ నిర్వహిస్తున్నామని, ఈ మీటింగ్‌కు గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరవుతున్నట్టు ఆయన పెషీ నుంచి మైనారిటీ శాఖ అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. ఈ విషయం తెలుసుకున్న కొప్పుల 'తన శాఖలో ఆయన జోక్యం ఏంటీ?.. లాస్ట్ ఇయర్ సైతం ఇలాగే చేసిండు? సోమవారం జరిగిన క్రిస్టియన్ భవన్ శంకుస్థాపన విషయంలో అలాగే చేసిండు. నాకు తెలియకుండానే శంకుస్థాపన పొగ్రామ్‌పై ఆఫీసర్లతో రివ్యూ పెట్టిండు.' అని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

ఐటీఐలలో నైపుణ్య శిక్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్)మంత్రిత్వ శాఖ (ఎంఎస్ డి ఇ) పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ దేశవ్యాప్తంగా ఐటీఐ లలో క్రాఫ్ట్స్ మన్ ట్రైనింగ్ స్కీమ్ (సీటీఎస్) ను అమలు చేస్తోంది.

ఐటీఐల ఏర్పాటు, నిర్వహణ రాష్ట్రాల పరిధిలోకి వస్తుంది, అయితే అఫిలియేషన్ కోసం ప్రమాణాన్ని నిర్ణయించడం, ధృవీకరణతో పాటు పరీక్షను నిర్వహించడం , పాఠ్యప్రణాళిక రూపకల్పన వంటి విధానాలు కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

ఐటీఐలలో శిక్షణ నాణ్యతను మెరుగుపరచడం నిరంతర ప్రక్రియ. ఈ దిశగా, అనుబంధ ప్రమాణాలు ,నిబంధనలను సమీక్షిస్తారు. పరిశ్రమ పద్ధతులకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక, కోర్సులు సవరించబడతాయి. ఇంకా, ఐటిఐలలో అందించే శిక్షణ నాణ్యతను కొలవడానికి సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో నియతానుసార తనిఖీలు ,ఉమ్మడి తనిఖీలు నిర్వహిస్తాయి. దీనికి అదనంగా, ప్రమాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ఐటిఐలలో నియతానుసారంగా , సకాలంలో గ్రేడింగ్ లను నిర్వహిస్తుంది.

పారిశ్రామిక శిక్షణ సంస్థల (ఐటిఐలు) ఏర్పాటు, రాష్ట్ర / కేంద్ర పాలిత ప్రాంతాల పరిధి లోని అంశం. కొత్త ఐటిఐల ఏర్పాటు కోసం రాష్ట్ర డైరెక్టరేట్ నుండి ప్రతిపాదన వచ్చినప్పుడల్లా, దానిని అఫిలియేషన్ ప్రమాణాలు ,నిబంధనల ప్రకారం పరిశీలించి, అఫిలియేషన్ మంజూరు చేస్తారు. 2016 నుంచి ప్రారంభించిన కొత్త ఐటిఐల వివరాలను అనుబంధం-1లో పొందుపరచడం జరిగింది.

కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కోపా), కంప్యూటర్ హార్డ్వేర్ అండ్ నెట్వర్క్ మెయింటెనెన్స్ (సీహెచ్ఎన్ఎం), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ (ఐటీఎస్ఈ), ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సిస్టమ్ మెయింటెనెన్స్ (ఐసీటీఎస్ఎం) వంటి సీటీఎస్ ట్రేడ్ల సవరించిన పాఠ్యాంశాల్లో క్లౌడ్ కంప్యూటింగ్/కోడింగ్ ఉద్యోగ పాత్రలను చేర్చారు. ట్రేడ్ వారీగా నమోదు వివరాలు అనుబంధం-ఎఎలో జతచేయబడ్డాయి.

భారత్ స్కిల్స్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ ద్వారా కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, సీసీఎన్ఏ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలపై స్వల్పకాలిక ఆన్ లైన్ ప్రోగ్రామ్ లను అందించడానికి ఐబిఎం, సిస్కో, మైక్రోసాఫ్ట్ వంటి వివిధ పరిశ్రమ భాగస్వాములతో డిజిటి భాగస్వామి గా ఉంది.

దీనికి అదనంగా, అన్ని ట్రేడ్ ల ఐ ఐ టి విద్యార్థుల కోసం ఐబిఎం (సిఎస్ఆర్ కింద) సహకారంతో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్స్ (ఎన్ఎస్ టిఐ) లో ఐటి, నెట్వర్కింగ్ ,క్లౌడ్ కంప్యూటింగ్ (ఎన్ఎస్ క్యు ఎఫ్ లెవల్ -6) లో రెండు సంవత్సరాల అడ్వాన్స్డ్ డిప్లొమా (ఒకేషనల్) ను కూడా నిర్వహిస్తోంది. ప్రస్తుత సెషన్ లో, మొత్తం 336 మంది విద్యార్థులు ఈ కోర్సు కింద శిక్షణ పొందుతున్నారు.

హస్తకళా శిక్షణ పథకం కింద, ప్రస్తుతం దేశంలో 14,953 పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటిఐలు) నడుస్తున్నాయి, మొత్తం 25,77,051 సీట్ల సామర్థ్యంతో, 2021-22 సెషన్లో 12,24,867 మంది ట్రైనీలకు ప్రవేశం లభించింది. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీ ప్రభుత్వ, ప్రైవేట్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సంస్థలు, (ఐటిఐలు) , వాటిలో చేరిన యువత జాబితా అనుబంధం-తితితి లో జత చేయబడ్డాయి.

10 అంతర్జాతీయ భాషలతో సహా 12 భాషల్లో 24X7 బహుభాషా పర్యాటక సమాచార-సహాయ కేంద్రాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది: శ్రీ జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 పర్యాటకుల భద్రత మరియు రక్షణ అనేది రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశం. అయితే, పర్యాటకులకు కల్పించాల్సిన భద్రతపై పర్యాటక మంత్రిత్వ శాఖకు పూర్తి అవగాహన ఉంది. పర్యాటకులకు సురక్షితమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి పర్యాటక మంత్రిత్వ శాఖ సాధ్యమైన అన్ని చర్యలను తీసుకుంది.

పర్యాటకులకు భద్రత మరియు రక్షణ కల్పించే అంశంలో గతంలో పర్యాటక మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాల (ఙు) యంత్రాగాలతో చర్చలు జరిపింది. పర్యాటకులకు భద్రత మరియు రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. పర్యాటకులకు ఊహించని విధంగా అవాంఛనీయ సంఘటన జరిగిన సమయంలో పరిస్థితిని ఎదుర్కోవడానికి, పర్యాటకులకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించడానికి పటిష్టమైన శాంతి భద్రతల వ్యవస్థ అభివృద్ధి చేయాలని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు పర్యాటక శాఖ సూచించింది.

పర్యాటక మంత్రిత్వ శాఖ సూచనకు ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, గోవా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాలు స్పందించాయి. రంగంలోకి దిగాయి.పర్యాటకుల భద్రత, రక్షణ కోసం పోలీసు వ్యవస్థను సిద్ధం చేశాయి.

పర్యాటకులకు అవసరమైన పోలీసు యంత్రాంగం పనిచేయాల్సిన తీరు తెలుసుకుని, పర్యాటకుల అవసరాలపై పోలీస్ శాఖకు అవగాహన కల్పించి దీనికి అనుగుణంగా పోలీసు వ్యవస్థ ఏ విధంగా పనిచేయాలి అన్న అంశంపై తన అధీనంలో స్వయంప్రతిపత్త సంస్థగా పనిచేస్తున్నఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ ద్వారా ఒక అధ్యయనాన్ని నిర్వహించింది. పర్యాటక మంత్రిత్వ శాఖ ఈ అధ్యయన నివేదిక నకలును "రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో పర్యాటక పోలీసుల పని, అత్యుత్తమ అభ్యాసాల నివేదిక " పేరుతో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు పంపింది. సంబంధిత రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు విభాగాన్ని నెలకొల్పి, పర్యాటకుల అవసరాలపై వారికి అవగాహన కల్పించాలని కోరడం జరిగింది.

ఈ అంశాన్నిరాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించేందుకు పర్యాటక మంత్రిత్వ శాఖ హోం మంత్రిత్వ శాఖ సహాయాన్ని కోరింది.

సమగ్ర పోలీసు వ్యవస్థ అభివృద్ధిపై బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఃఖఖీడఆ) పర్యాటక పోలీసు యంత్రాంగంపై అధ్యయనాన్ని నిర్వహించింది.జాతీయ స్థాయిలో ఒకే విధమైన పర్యాటక పోలీసు వ్యవస్థను అభివృద్ధి చేసి, అమలు చేయడానికి 2022 అక్టోబర్ 19 న న్యూఢిల్లీలో టూరిజం మంత్రిత్వ శాఖ రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల పోలీస్డీజీలు/ఐజీల జాతీయ సదస్సును నిర్వహించింది.

పర్యాటక మంత్రిత్వ శాఖ 10 అంతర్జాతీయ భాషలు (జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, పోర్చుగీస్, రష్యన్, చైనీస్,జపనీస్, కొరియన్, అరబిక్) సహా 12 భాషల్లో టోల్ ఫ్రీ నంబర్ 1800111363 లేదా షార్ట్ కోడ్ 1363లో 24ఓ7 బహుళ-భాషా పర్యాటక సమాచారం-సహాయం-లైన్‌ను ఏర్పాటు చేసింది. స్వదేశీ పర్యాటకుల కోసం హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. ఈ సౌకర్యం ద్వారా దేశ, విదేశీ పర్యాటకులు భారతదేశంలో ప్రయాణానికి సంబంధించిన సమాచారం, సహాయ సేవలు పొందవచ్చు. భారతదేశంలో ప్రయాణిస్తున్నప్పుడు ఆపదలో ఉన్న పర్యాటకులకు తగిన మార్గదర్శకత్వం అందించడానికి ఈ సౌకర్యం ఉపయోగపడుతుంది.

అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పర్యాటక శాఖ లతో సహా పర్యాటక రంగంతో సంబంధం ఉన్న అన్ని వర్గాల సహకారంతో భారతదేశంలో 'సురక్షితమైన, గౌరవనీయమైన పర్యాటకం కోసం ప్రవర్తనా నియమావళి' ని పర్యాటక మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. గౌరవం,భద్రత, రక్షణ పర్యాటకుల ప్రాథమిక హక్కుగా పర్యాటక శాఖ గుర్తించింది. మార్గదర్శకాలకు అనుగుణంగా పర్యాటకులు, స్థానిక నివాసితులు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల దోపిడీకి గురి కాకుండా ఈ మార్గదర్శకాలు దోహదపడతాయి.

ఈ విషయాన్ని పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్‌రెడ్డి ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు

గ్లోబల్ ఇండస్ట్రీకి అనుగుణంగా ట్రైనింగ్ మాడ్యూల్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13యువతకు ఉత్తమ అవకాశాలను అందించడానికి ప్రపంచ పరిశ్రమల నిబంధనల ప్రకారం వివిధ కేటగిరీలలో రీ-ట్రైనింగ్ మాడ్యూల్స్ తయారు చేయవలసిన అవసరాన్ని అంచనా వేయడానికి నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత్వ (ఎంటర్ప్రెన్యూర్షిప్) మంత్రిత్వ శాఖ ఎలాంటి అధ్యయనం చేయలేదు. అయితే, ఎం ఎస్ డి ఇ ఆధ్వర్యం లోని ఎన్ ఎస్ డి సి ఇంటర్నేషనల్ ఆస్ట్రేలియా, బ్రహైన్, కెనడా, జర్మనీ, జపాన్, కింగ్ డం ఆఫ్ ఆఫ్ సౌదీ అరేబియా, కువైట్, మలేషియా, ఒమన్, ఖతార్, రొమేనియా, సింగపూర్, స్వీడన్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ కింగ్ డం వంటి 16 దేశాలలో నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తికి గల డిమాండ్ పై అంతర్జాతీయ అంచనా జరిపింది. అయినప్పటికీ, ప్రపంచ అవసరాలను అర్థం చేసుకోవడానికి నైపుణ్య శిక్షణ తులనాత్మక విశ్లేషణ నిర్వహించబడలేదు.

స్కిల్ ఇండియా మిషన్ కింద, నైపుణ్య అభివృద్ధి ,వ్యవస్థాపకత్వ మంత్రిత్వ శాఖ (ఎంఎస్ డి ఇ) దేశవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పిఎంకెవివై), జన్ శిక్షన్ సంస్థాన్ (జెఎస్ఎస్), నేషనల్ అప్రెంటిస్షిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్ఎపిఎస్), పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటిఐ) వంటి వివిధ పథకాల ద్వారా నైపుణ్య శిక్షణను అందిస్తోంది. 30.09.2022 నాటికి, మొత్తం 166.64 లక్షల మంది అభ్యర్థులకు పిఎంకెవివై (2015 నుండి), జెఎస్ఎస్ (2018 నుండి), ఎన్ఏపిఎస్ (2018 నుండి) పథకాల కింద శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పొందిన అభ్యర్థులలో 9.17 లక్షల మంది అభ్యర్థులు షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కు చెందినవారు. హర్యానా రాష్ట్రంలో 8.03 లక్షల మంది అభ్యర్థులకు పిఎంకెవివై, జెఎస్ఎస్, ఎన్ఏపిఎస్ కింద శిక్షణ ఇచ్చారు. ఇందులో షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థుల సంఖ్య 5335.

ఐటీఐల ద్వారా 2014-2022 మధ్య కాలంలో మొత్తం 69.08 లక్షల మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. వీరిలో 7.72 లక్షల మంది షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఉన్నారు. హర్యానా రాష్ట్రం కోసం, 2014-2022 మధ్య ఎస్ టి అభ్యర్థులతో సహా 2.90 లక్షల మందికి ఐటీఐల ద్వారా శిక్షణ ఇచ్చారు. నైపుణ్య శిక్షణా సంస్థలలో పరిశ్రమల స్థాపన విద్య, శిక్షణ, సలహా, వ్యవస్థాపకత్వ నెట్ వర్క్ ను సులభంగా పొందడం ద్వారా వ్యవస్థాపకత్వ అభివృద్ధికి అనువైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి మంత్రిత్వ శాఖ ఒక పైలట్ పథకం అయిన ప్రధాన మంత్రి యువ (పిఎం యువ) యోజనను అమలు చేసింది. పది రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేశారు. 31.03.2022 నాటికి, దేశవ్యాప్తంగా సుమారు 62,577 మంది అభ్యర్థులు ఈ పథకం నుండి ప్రయోజనం పొందారు.

ప్రపంచ మార్కెట్ లో పోటీ పడటానికి ఎస్టీ కేటగిరీ అభ్యర్థులతో సహా యువతకు నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించడానికి ఎం ఎస్ డిఇ ద్వారా సమాచార మార్పిడి, నైపుణ్య సామరస్యం, అర్హతల గుర్తింపు మొదలైన రంగాలలో సహకార ఫ్రేమ్ వర్క్ ను అందించడానికి నైపుణ్యాభివృద్ధి రంగంలో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి వివిధ చొరవలు తీసుకున్నారు. ఎంఎస్ డిఇ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ డిసి కూడా ఉద్యోగ శిక్షణ, సామర్థ్య నిర్మాణం మొదలైన వాటిపై యజమానుల అనుసంధానం కోసం బి టు బి ఒప్పందాలు చేసింది.

ఇంకా, ప్రవాసి కౌశల్ వికాస్ యోజన (పికెవివై) పథకం కింద, ఎంఇఎ సహకారంతో ఎంఎస్ డి ఇ అభ్యర్థులకు ప్రీ-డిపార్చర్ ఓరియెంటేషన్ ట్రైనింగ్ (పిడిఓటి) ను అందిస్తోంది, తద్వారా వారు విదేశాలలో పోటీపడటానికి అవసరమైన సాఫ్ట్ నైపుణ్యాలు కలిగి ఉంటారు. అలాగే, అంతర్జాతీయ నైపుణ్యాల ప్రమాణాలకు ప్రభావం పెంచడానికి, ప్రభుత్వం 2007 నుండి ప్రపంచ నైపుణ్యాల పోటీలో పాల్గొంటోంది. ఈ పోటీ 2022 ఎడిషన్ లో, హర్యానా నుండి 01 ఎక్సలెన్స్ పతకాలతో సహా 02 వెండి పతకాలు 03 కాంస్య పతకాలు ,13 ఎక్సలెన్స్ పతకాలతో భారతదేశం 11 వ స్థానంలో ఉంది.

నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ఈ రోజు లోక్ సభలో ఒక లిఖితపూర్వక సమాధానం లో ఈ వివరాలు తెలిపారు.

గిరిజన రిజర్వేషన్లపై కేంద్రం మొండి వైఖరి మానుకోవాలి

- బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్

ఖమ్మం, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ గిరిజన రిజర్వేషన్ల పెంపును కేంద్ర ప్రభుత్వం మరోసారి అడ్డుకునేలా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకులు, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ మండిపడ

ఈసీఎల్జీఎస్ కింద రూ. 3.58 లక్షల కోట్లు జారీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఈసీఎల్జీఎస్) 2020 మేలో ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా, అర్హత కలిగిన సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), వ్యాపార సంస్థలకు వారి కార్యాచరణ బాధ్యతలను తీర్చడంలో, వారి వ్యాపారాలను పునఃప్రారంభించడంలో మద్దతు ఇవ్వడానికి ప్రారంభించారు. .

ఈ పథకం కింద, అర్హులైన రుణగ్రహీతలకు రుణాలు అందించే సంస్థలకు 100% క్రెడిట్ గ్యారెంటీ వర్తిస్తూఉంది. పథకం కింద అనుమతించదగిన హామీ పరిమితిని రూ. 4.5 లక్షల కోట్ల నుంచి రూ. 5 లక్షల కోట్లుకు పెంచారు. అదనపు హామీ కవర్‌తో పౌర విమానయాన రంగంతో సహా హాస్పిటాలిటీ మరియు సంబంధిత సంస్థల కోసం ప్రత్యేకంగా రూ.50,000 కోట్లు కేటాయించారు.

అందువల్ల, దేశీయ విమానయాన సంస్థలకు ఇటీవలి క్రెడిట్ మద్దతు పథకంలో ఎంఎస్ఎంఈల వాటా తగ్గింపునకు దారితీయలేదు. 30.11.2022 నాటికి, ఈసీఎల్జీఎస్ కింద రూ. 3.58 లక్షల కోట్ల గ్యారెంటీలు జారీ అయ్యాయి. , దీని వలన 1.19 కోట్ల మంది రుణగ్రహీతలు ప్రయోజనం పొందుతున్నారు.

అర్హులైన 35 బాంకులకు చెందిన 3,06,146 మంది డిపాజిటర్లకు క్లెయిముల పరిష్కారం కింద రూ. 4,055.10 కోట్లు చెల్లించిన డిఐసీజీసీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13డిపాజిట్ బీమా, ఋణ హామీ సంస్థ సవరణ చట్టం, 2021 అమలులోకి వచ్చిన 1.9.2021 మొదలుకొని 30.11.2022 దాకా డిఐసీజీసీ అర్హులైన 35 బాంకులకు చెందిన 3,06,146 మంది డిపాజిటర్లకు క్లెయిముల పరిష్కారం కింద రూ. 4,055.10 కోట్లుచెల్లించింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కిసన్ రావ్ కరడ్ లోక్ సభలో ఈ రోజు ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు.

పరిష్కరించిన క్లెయిముల వివరాలు అనుబంధం -1 లో ఉన్నాయని మంత్రి చెప్పారు.

చట్ట సవరణకు ముందు పదేళ్ళ కాలానికి సంవత్సరాల వారీగా, బాంకుల వారీగా డీఐసీజీసీ చేసిన క్లెయిముల పరిష్కారం, అలా పరిష్కరించినందుకు డీఐసీజీసీకి చెల్లింపులు, రికవరీ శాతం తదితర సమాచారమ్ అనుబంధం-2 లో ఇవ్వబడింది.

మరింత సమాచారం ఇస్తూ, డీఐసీజీసీ చట్టం, 1961 ప్రకారం 1.9.2021 నుంచి 30.11.2022 వరకు బాంకు డిపాజిటర్లకు డిపాజిట్ బీమా చెల్లింపు జరిగిన తరువాత 12 బాంకులు దివాలా తీశాయన్నారు. ఈ వివరాలు అనుబంధం-3 లో పొందుపరచామన్నారు.

మరింత నేపథ్య సమాచారం అందిస్తూ, డీఐసీజీసీ చట్టం, 1961 ను డీఐసీజీసీ (సవరించిన) చట్టం, 2021 గా చేసిన తరువాత రూ. 5 లక్షల లోపు డిపాజిటర్లు ఒక నిర్దిష్ట కాలపరిమితి లోగా తమ డిపాజిట్లు తీసుకునే అవకాశం కలిగిందన్నారు. 90 రోజులలోగా మధ్యంతర చెల్లింపులకు రిజర్వ్ బాంకుకు వీలుకలిగిందన్నారు. ఏఐడి కింద ఉంచిన బాంకులు మొత్తం డిపాజిటర్ల వివరాలను 45 రోజులలోగా సమర్పించాల్సి ఉంటుందని, 90 రోజులలోగా డీఐసీజీసీ ఆ క్లెయిమ్ లను పరిష్కరిస్తుందని వివరించారు.

ప్రజల పక్షాన పోరాడుతాం.. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం : కాంగ్రెస్ నేత రాకేష్ రెడ్డి

తిరుపతి డిసెంబర్ 13: ప్రజల పక్షాన పోరాడి, కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం తీసుకొస్తాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోచారెడ్డి రాకేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పోలవరం, రాష్ట్ర రాజధాని అమరావతి ,రైల్వే జోన్, తీసుకుని వచ్చే సత్తా ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని వివరించారు. అలాగే యువజన విభజన చట్టంలోని 18 హామీలు నెరవేరాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, విశాఖ స్టీల్ ప్లాంట్. ఎయిర్పోర్ట్ , ప్రభుత్వ సెక్టార్లన్నీ అమ్మి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు. ఇటీవల జరిగిన గుజరాత్ ఎన్నికలు చూపించి అన్ని రాష్ట్రాల్లో బీజేపీకి బాగుండాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్గడ్, రాజస్థాన్, ఎన్నికల్లో బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. గుజరాత్ లో మాత్రమే బీజేపీ విజయం సాధిస్తే సరిపోదని మిగతా రాష్ట్రాల్లో వెనుకబడి ఉందని విమర్శించారు.

జగన్మోహన్ రెడ్డికి 21, ఎంపీలు ఇచ్చిన రాష్ట్ర ప్రత్యేక ప్యాకేజీ గురించి రాష్ట్రాన్ని గురించి పార్లమెంట్లో అడిగే పరిస్థితిలో లేదన్నారు. లక్ష కోట్ల రూపాయలు అప్పుల్లో ఉంటే రాష్ట్రాన్ని 8:30 లక్షల కోట్లు రూపాయలకు అప్పుల్లోకి తీసుకుని వచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తెలియజేశారు. జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ అయోమయ పరిస్థితిలో ఉన్నారన్నారు.

రానున్న ఎన్నికల్లో టిడిపి, వైఎస్ఆర్సిపి పార్టీకి జనసేన పార్టీకి ఓట్లు వేస్తే బిజెపి పార్టీకి ఓట్లు వేసినట్లే అని ఈ పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

ఇటీవల భారత్ జోడి యాత్ర రాహుల్ గాంధీ నిర్వహించినప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరారు. ప్రజల పక్షాన పోరాటం చేసి పార్టీని పూర్వ వైభవం తీసుకువస్తామని. తమకు ఏ పార్టీతో పోత్తు ఉండదని ప్రజలే తమకు పొత్తు అని తెలియజేశారు.

శ్రీ శ్రీనివాస విశ్వశాంతి హోమానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ

తిరుపతి డిసెంబర్ 13: తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో శ్రీ శ్రీనివాస విశ్వశాంతి హోమానికి రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ వైవి.సుబ్బారెడ్డి, ఈఓ శ్రీ ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ఆచార్యవరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఆ తరువాత యాగశాల వైదిక కార్యక్రమాలు, నీరాజనం, తీర్థప్రసాద వినియోగం చేశారు. ధర్మగిరి వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ శ్రీ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని ఆధ్వర్యంలో డిసెంబరు

13 నుండి 18వ తేదీ వరకు 22 మంది రుత్విక్కులు శ్రీ శ్రీనివాస విశ్వశాంతి హోమం నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 నుండి 12 గంటల వరకు, సాయంత్రం 6 నుండి 8.30 గంటల వరకు హోమ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

నిఘా నీడలో దేహధారుఢ్య పరీక్షలు

- ప్రశాంతంగా కొనసాగుతున్న పోలీస్ ఉద్యోగాల ఎంపిక పక్రీయ
- ఐదవరోజు హాజరైన1098 మహిళ అభ్యర్థులు
- తుది పరీక్షలకు అర్హత సాధించిన 700 అభ్యర్థులు

ఖమ్మం, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): పోలీస్ ఉద్యోగాల ఎంపిక పక్రియలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న దేహధారుఢ్య పరీక్షలు నిఘా నీడలో ప్రశాంతంగా కొనసాగుతుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ డివైస్, సెన్సార్, సీసీ కెమెరాల రికార్డులు వంటి అధునిక సాంకేతిక పద్ధతులలో జరుగుతున్న శారీరక ధారుఢ్య పరీక్షలు పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదవరోజు 1098 మహిళ అభ్యర్థులు హాజరైయ్యారని, అందులో తుది పరీక్షలకు 700 మంది మహిళ అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. మంగళవారం 1295 అభ్యర్థులు హాజరు కావాల్సివుండగా 1098 హాజరైయ్యారు. హాజరైన మహిళ అభ్యర్థులకు చెందిన డాక్యుమెంట్స్ పరిశీలించి, బయోమెట్రిక్, రిస్ట్ బ్యాండ్, ఆర్ఎఫ్ఐడీ జాకెట్ ధరింప చేశారు. ఆనంతరం 800 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులు తదుపరి ఎత్తు, లాంగ్ జంప్, షార్ట్ పూట్ లో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్స్ లో వైద్యులతో కూడిన మెడికల్ బృందం, అంబులెన్స్ అందుబాటులో వుంచారు.

ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా

న్యూఢిల్లీ, డిసెంబర్ 13దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్షిప్ మేళా (పిఎంఎన్ఎఎమ్) ను ప్రభుత్వం నిర్వహించింది. జూన్ 2022 లో ప్రారంభమైనప్పటి నుండి 2022 నవంబర్ నెల వరకు ఐదు మేళా లను నిర్వహించారు. స్థానిక పరిస్థితులు / పండుగలు మొదలైన వాటి ఆధారంగా జిల్లా / ప్రదేశం , మేళా రోజును ఎంచుకునే సౌలభ్యంతో అన్ని జిల్లాలు త్రైమాసికానికి ఒకసారి , సంవత్సరానికి నాలుగు సార్లు జరిగేలా ప్రతి రెండవ సోమవారం మొత్తం 1/3 జిల్లాల్లో పిఎంఎన్ఎఎమ్ ను నిర్వహించాలని రాష్ట్రాలకు / కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా జాబితా అనుబంధం-1లో ఉంది. కార్పొరేట్ కంపెనీలతో సహా వాటాదారులలో మేళా ఆసక్తిని రేకెత్తించింది. సంస్థలు, పాల్గొన్న అభ్యర్థులు , అప్రెంటిస్ షిప్ కాంట్రాక్ట్ కు సంబంధించి రాష్ట్రాల వారీగా జాబితా అనుబంధం-2 లో ఉంది.

అప్రెంటిస్ షిప్ శిక్షణ ద్వారా ఏటా పది లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ దిశగా సంస్థలు , అభ్యర్థుల చురుకైన భాగస్వామ్యానికి పిఎంఎన్ఎఎమ్ ఒక వేదికగా ఉపయోగించబడుతోంది. ఇది భాగస్వామ్య సంస్థలు/ పరిశ్రమలలో ఉన్న వివిధ అవకాశాలపై యువతకు అవగాహన కల్పిస్తుంది.అందువల్ల, పిఎంఎన్ఎఎమ్ ఎక్కువ సంఖ్యలో యువత , సంస్థలు / పరిశ్రమలను అప్రెంటిస్షిప్ పరిధిలోకి తీసుకురావడానికి సహాయపడుతుంది.

అప్రెంటిస్ షిప్ మేళాలు సంస్థలు/ పరిశ్రమలలో యువతకు అప్రెంటీస్ షిప్ అవకాశాలను సృష్టిస్తాయి, ఉద్యోగ శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్య అంతరాన్ని పూడ్చడానికి , వారిని పరిశ్రమకు సిద్ధంగా ఉపాధి పొందగలిగేలా చేస్తాయి.

పి ఎమ్ ఎన్ ఎ ఎమ్ సంస్థలు/ కంపెనీలు అభ్యర్థుల విశిష్ట భాగస్వామ్యానికి దోహదపడుతుంది. భాగస్వామ్య కంపెనీల్లో ఉన్న వివిధ అవకాశాలపై యువతకు అవగాహన కల్పిస్తుంది.

సంస్కరణలు (సులభతరం , ప్రక్రియ సరళీకరణలు) ద్వారా అప్రెంటిస్ షిప్ శిక్షణ, అవగాహన వర్క్ షాప్ లు, సంస్థలు / యజమానులతో నిరంతరం నిమగ్నం కావడం, అప్రెంటిస్ షిప్ మేళా, విద్యార్థులు , సంస్థలలో అప్రెంటిస్ షిప్ శిక్షణ గురించి అవగాహన కల్పించడానికి పబ్లిక్ రీచ్ అవుట్ ద్వారా అప్రెంటీస్ షిప్ శిక్షణ దిశగా మంత్రిత్వ శాఖ ఇచ్చిన ప్రాధాన్యత సానుకూల ప్రభావాన్ని చూపుతోంది.ఈ కార్యక్రమాలన్నీ అప్రెంటీస్ ల సంఖ్య 2020-21 లో 2.90 లక్షల నుండి 2021-22 లో 5.8 లక్షలకు పెరగడానికి దారితీశాయి. అదే కాలంలో వ్యయంరూ .120 కోట్ల నుండి రూ .217 కోట్లకు పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అప్రెంటిస్ల సంఖ్య 10 లక్షలకు పెరగడానికి దారితీస్తుందని భావిస్తున్నారు.

(ఎఫ్) ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి), దూరదర్శన్, కమ్యూనిటీ రేడియోలు, ఆల్ ఇండియా రేడియో వంటి ప్రభుత్వ మీడియా ఛానల్స్, మైగవ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారం లు, ప్రింట్ మీడియా, డిజిటల్ మీడియా (ఎస్ఎంఎస్) వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారం ల ద్వారా, స్థానిక స్థాయిలో ఐటిఐల ద్వారా చురుకైన రాష్ట్ర / జిల్లా భాగస్వామ్యం, కరపత్రాల ద్వారా, పాఠశాలలు , కళాశాలల సమీకరణ ద్వారా, ప్రాంతీయ నైపుణ్య అభివృద్ధి , వ్యవస్థాపకత్వ ప్రాంతీయ డైరెక్టరేట్ల (ఆర్డిఎస్డిఇ) ప్రచార డ్రైవ్ , బోర్డ్ ఆఫ్ అప్రెంటీస్ షిప్ ట్రైనింగ్ (బోట్), సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (ఎస్ ఎస్ సిలు), థర్డ్ పార్టీ అగ్రిగేటర్స్ (టి పి ఎ లు), , లోకల్ ఇండస్ట్రీ అసోసియేషన్ ల ద్వారా అప్రెంటిస్ షిప్ మేళా లను నిర్వహించడానికి విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు.

విద్యార్థులకు , సంస్థలు / పరిశ్రమలలో అప్రెంటీస్ షిప్ గురించి అవగాహన కల్పించడానికి , యువతకు అప్రెంటిస్ షిప్ అవకాశాలను సృష్టించడానికి ప్రభుత్వం దేశవ్యాప్తంగా 250 అప్రెంటీస్ షిప్ అవగాహన వర్క్ షాప్ లను నిర్వహిస్తోంది. ఇది అభ్యర్థుల దరఖాస్తులు / రిజిస్ట్రేషన్లను అప్రెంటిస్షిప్ ఒప్పందాలుగా మార్చడానికి సంస్థలు, అభ్యర్థులు ఎక్కువగా పాల్గొనేందుకు దోహదపడుతుంది.

.నైపుణ్యాభివృద్ధి , ఎంటర్ప్రిన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ వివిధ వాటాదారులతో సంప్రదించి, సంస్థలు అప్రెంటిస్ల సంఖ్యను పెంచేందుకు పోర్టల్ , ప్రక్రియలను సరళీకృతం చేయడానికి , ఎన్ఎపిఎస్ మార్గదర్శకాలను సవరించడానికి అనేక చర్యలు తీసుకుంది. పోర్టల్/అప్రెంటీస్ షిప్ ప్రక్రియలను సరళీకృతం చేయడానికి, అప్రెంటీస్ షిప్ నియామక ప్రక్రియను సులభతరం చేయడానికి 2021 డిసెంబర్, 2022 నవంబర్ మధ్య ఎనిమిది ఆఫీస్ మెమోరాండం లను (ఒఎమ్ లు) జారీ చేశారు.

మంత్రిత్వ శాఖ సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ (సి పి ఎస్ యు) తో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఎక్కువ మంది అప్రెంటిస్లను నియమించడానికి, వారి కాంట్రాక్టర్లు , డీలర్లు / సరఫరా దారుల మొత్తం గొలుసును అప్రెంటిస్లను నియమించేలా ప్రోత్సహించడానికి 02-05-2022 న సి పి ఎస్ యు ల ఉన్నత యాజమాన్యాలతో వర్చువల్ సమావేశం కూడా నిర్వహించింది. అలాగే, దేశవ్యాప్తంగా ప్రతిపాదిత 250 అప్రెంటిస్ షిప్ అవగాహన వర్క్ షాప్ లు, ఇంకా నెలవారీ అప్రెంటిస్ షిప్ మేళా లలో సి పి ఎస్ యు లకు భాగస్వామ్యం కల్పిస్తోంది.

జల సంరక్షణ అక్షర ప్రచార కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13ఒక ప్రాంతం లేదా దేశంలో సరాసరిన ఏడాది కాలంలో లభించే నీటి లభ్యత ఆ ప్రాంతం లేదా దేశం భౌగోళిక, జల వాతావరణ అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఒక వ్యక్తికి సరాసరిన అందుబాటులో ఉండే నీటి పరిమాణం సంబంధిత దేశ జనాభాపై ఆధారపడి ఉంటుంది.జనాభా పెరగడంతో సరాసరి వ్యక్తిగత నీటి లభ్యత తగ్గుతోంది. భౌగోళిక పరిస్థితులు, వర్షం కురవడంతో చోటు చోటు చేసుకుంటున్న మార్పుల వల్ల దేశంలో అనేక ప్రాంతాల్లో నీటి లభ్యత జాతీయ సరాసరి కంటే తక్కువగా ఉంది. దీనివల్ల అనేక రాష్ట్రాలు నీటి కొరతను/ ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

నీరు రాష్ట్ర జాబితాలో ఉంది. నీటి లభ్యత ఎక్కువ చేయడం, జల సంరక్షణ, జల వనరుల సమర్ధ వినియోగం లాంటి ప్రాథమిక బాధ్యతను రాష్ట్రాలు స్వీకరించాయి. రాష్ట్రాలు అమలు చేస్తున్న కార్యక్రమాలకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక పరమైన సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందజేస్తోంది. దీని కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు రూపొందించింది.

రాష్ట్రాల సహకారంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. 2024 నాటికి దేశంలో గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరు సరఫరా చేయాలన్న లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ అమలు జరుగుతోంది.

ప్రతి ఒక్కరికి నిర్ణీత ప్రమాణాల మేరకు మంచి నీరు సరఫరా చేసి, నీటి భద్రత కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2021 అక్టోబర్ ఒకటో తేదీన అమృత్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింది.

జల వనరుల సమర్ధ వినియోగం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కార్యక్రమాన్ని 2015-16 నుంచి అమలు చేస్తోంది. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన-వేగవంతమైన నీటిపారుదల ప్రయోజనం కార్యక్రమం కింద 2016-17లో అమలులో ఉన్న 99 భారీ,మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించడం జరిగింది. రాష్ట్రాల సహకారంతో వేగవంతమైన నీటిపారుదల ప్రయోజనం కార్యక్రమం కింద ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించిన ప్రాజెక్టుల్లో 50 ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయింది. 2021-22 నుంచి 2025-26 వరకు ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కార్యక్రమాన్ని పొడిగించాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. పథకాన్ని 93,068.56 కోట్ల రూపాయల వ్యయంతో అమలు చేయడం జరుగుతుంది. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన- హర్ ఖేత్ కో పానీ పరిధిలోకి కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అండ్ వాటర్ మేనేజ్మెంట్ పథకాన్ని 2015-16 నుంచి తీసుకు రావడం జరిగింది. సృష్టించిన నీటిపారుదల సామర్థ్యాన్ని వినియోగాన్ని మెరుగుపరచడం మరియు పార్టిసిపేటరీ ఇరిగేషన్ మేనేజ్మెంట్ (ఖఎఓ) ద్వారా స్థిరమైన ప్రాతిపదికన వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరచడం లక్ష్యంగా కమాండ్ ఏరియా డెవలప్మెంట్ పనులు అమలు జరుగుతాయి.

నీటిపారుదల, పారిశ్రామిక మరియు గృహ రంగంలో సమర్ధవంతమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడం, నియంత్రించడం మరియు నియంత్రణ కోసం బ్యూరో ఆఫ్ వాటర్ యూజ్ ఎఫిషియెన్సీ (ఃచిజఇ) ఏర్పాటు అయింది. దేశంలో నీటిపారుదల, తాగునీటి సరఫరా, విద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలు మొదలైన వివిధ రంగాలలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి బ్యూరో సహకారం అందిస్తుంది.

"సాహి ఫసల్" ప్రచారం నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో నీటి అవసరం ఎక్కువగా లేని పంటలను పండించడానికి రైతులను ప్రోత్సహించడానికి ,జల వనరుల సమర్ధ వినియోగం, పంటలకు గిట్టుబాటు ధర అందించడం, ఆరోగ్యవంతమైన సారవంత భూమిని అందుబాటులోకి తేవడం, సంబంధిత ప్రాంత వాతావరణ భౌగోళిక పరిస్థితులకు అనువైన పంటలు అభివృద్ధి చేయడం, పర్యావరణహిత వ్యవసాయం సాగేలా చేయడం ప్రధాన లక్ష్యంగా కార్యక్రమం అమలు జరుగుతోంది.

భవిష్యత్తు కోసం జలవనరులను సంరక్షించే లక్ష్యంతో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా 2022 ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం రోజున మిషన్ అమృత్ సరోవర్ ప్రారంభమయ్యింది. . దేశంలోని ప్రతి జిల్లాలో 75 నీటి వనరులను అభివృద్ధి చేయడం మరియు పునరుజ్జీవింపచేయడం ఈ మిషన్ లక్ష్యంగా ఉంది .

జల్ శక్తి అభియాన్: జల్ శక్తి అభియాన్ కింద మూడవ కార్యక్రమంగా క్యాచ్ ద రెయిన్ - 2022 కార్యక్రమం అమలు జరుగుతోంది. 29.3.2022న అన్ని జిల్లాల (గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలు) అన్ని బ్లాక్‌లలో కార్యక్రమం ప్రారంభమయింది. (1) నీటి సంరక్షణ మరియు వర్షపు నీటి సంరక్షణ (2) అన్ని నీటి వనరులను లెక్కించడం, జియో-ట్యాగింగ్, జాబితా తయారు చేయడం; దాని ఆధారంగా నీటి సంరక్షణ కోసం శాస్త్రీయ ప్రణాళికల తయారీ (3) అన్ని జిల్లాల్లో జల్ శక్తి కేంద్రాల ఏర్పాటు (4) తీవ్రమైన అడవుల పెంపకం మరియు (5) అవగాహన కల్పించడం లక్ష్యాలుగా కార్యక్రమాన్ని అమలు చేస్తారు.

నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సహకారంతో 2020 డిసెంబర్ 21న జలశక్తి మంత్రి మరియు యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఒక అవగాహనా కార్యక్రమాన్ని ప్రారంభించాయి. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ దేశంలో అవగాహన కల్పన ప్రచారాన్ని అమలు చేస్తోంది. ర్యాలీలు, జల్ చౌపల్స్, క్విజ్‌లు, డిబేట్లు, స్లోగన్ రైటింగ్ పోటీలు, వాల్ రైటింగ్‌లు మొదలైన అనేక కార్యకలాపాల ద్వారా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సాగిస్తున్న ప్రచారంలో 3.82 కోట్ల మంది ప్రజలను 36.60 లక్షల కార్యకలాపాలలో నిమగ్నం చేసింది.

వాటాదారుల ప్రయోజనం కోసం నేషనల్ అక్విఫర్ మ్యాపింగ్ మరియు మేనేజ్మెంట్ (ఔంఖిజఎఓ) అధ్యయన ఫలితాలను ప్రచారం చేయడానికి క్షేత్ర స్థాయిలో పబ్లిక్ ఇంటరాక్షన్ ప్రోగ్రామ్‌లు (ఖఎఖ) నిర్వహించబడుతున్నాయి. ఇప్పటి వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో 1300 ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వీటిలో దాదాపు లక్ష మంది పాల్గొన్నారు.

సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (అఉచిః), జల వనరుల శాఖ, నదుల అభివృద్ధి, గంగా పునరుజ్జీవనం ల శిక్షణా విభాగంగా రాజీవ్ గాంధీ నేషనల్ గ్రౌండ్ వాటర్ ట్రైనింగ్ ఉ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ , రాయ్‌పూర్, ఛత్తీస్‌గఢ్ వ్యవహరిస్తోంది.

కంద్ర ప్రభుత్వం/ రాష్ట్ర ప్రభుత్వం/ ఖూజ/ ఔఉూ/ అకడమిక్ ఇన్‌స్టిట్యూట్‌ల అధికారులకు మూడు విభిన్న రకాల శిక్షణలను (టైర్-ఎ, టైర్-ఎఎ మరియు టైర్-ఎఎఎ) రాజీవ్ గాంధీ నేషనల్ గ్రౌండ్ వాటర్ ట్రైనింగ్ ఉ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహిస్తోంది.

గ్రామీణ అభివృద్ధి, నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాల రీఛార్జ్‌లో ఉత్తమ విధానాలను ప్రోత్సహించడానికి జాతీయ జల అవార్డులు మరియు నీటి హీరోలు - "మీ కథల పోటీని భాగస్వామ్యం చేయండి"ని జలవనరుల శాఖ ఏర్పాటు చేసింది.

సమాచారం, విద్య కమ్యూనికేషన్ (ఎఇఅ) పథకం కింద జలవనరుల మంత్రిత్వ శాఖ దేశం వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు (శిక్షణలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ఎగ్జిబిషన్‌లు, వాణిజ్య ఛార్జీలు మరియు పెయింటింగ్ పోటీలు మొదలైనవి) నిర్వహిస్తోంది. వర్షపు నీటి సేకరణ, మరియు భూగర్భ జలాలకు కృత్రిమ రీఛార్జ్ ప్రోత్సహించడానికి వీటిని నిర్వహిస్తారు.

ఈ సమాచారాన్ని జలశక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ బిశ్వేశ్వర్ తుడు ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం లో తెలిపారు.

షర్మిల పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

హైదరాబాద్, డిసెంబర్ 13:వైఎస్ఆర్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన పాదయాత్రపై తెలంగాణ హైకోర్టుకు వెళ్లారు. పాదయాత్రకు వరంగల్ పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని పిటిషన్ దాఖలు చేశారు. దీంతో వైఎస్ షర్మిల పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

వరంగల్ పోలీసులు పాదయాత్రకు అనుమతించడం లేదని షర్మిల హైకోర్టులో లంచ్ మోచన్ పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై విచారించిన హైకోర్టు షర్మిల పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే గతంలో ఇచ్చిన షరతులు వర్తిస్తాయని హైకోర్టు పేర్కొంది.

ఒక్కసారి మాత్రమే వినియోగించగల ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13సవరించిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, 2016కు అనుగుణంగా ఒక్కసారి మాత్రమే ఉపయోగించగలిగే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం సహా నిబంధనల అమలు కోసం నిర్దేశిత అధికారులకు చట్టబద్ధమైన చట్రాన్ని అందిస్తుంది. దిగువన పేర్కొన్న తక్కువ వినియోగం, చెత్తపోగుపడే అవకాశం ఎక్కువగా ఉన్న ఒక్కసారి మాత్రమే ఉపయోగించగల ప్లాస్టిక్ వస్తువులను 1 జులై, 2022 నుంచి ప్లాస్టిక్ వ్యర్థ నిర్వహణ సవరణ నిబంధనలు 2021కు అనుగుణంగా నిషేధించారు-

ప్లాస్టిక్ తో చేసిన ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ పుల్లలు కలిగిన బెలూన్లు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండీ పుల్లలు, ఐస్‌క్రీమ్ పుల్లలు, అలంకరణ కోసం పోలిస్టైరీన్ (థెర్మోకోల్); ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, స్ట్రాలు, ట్రేలు, స్వీట్ బాక్స్‌ల చుట్టూ వేసే ప్యాకేజింగ్ ఫిల్మ్‌లు, ఆహ్వాన పత్రికలు, సిగరెట్ ప్యాకెట్లు, 100 మైక్రాన్ల కన్నా తక్కువ గల ప్లాస్టిక్ లేదా పివిసి బ

కేంద్రంలో రానున్నది రైతు సర్కారే : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, డిసెంబర్ 13:భారత దేశంలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురావాలని కేసీఆర్ భావిస్తున్నారని, రానున్నది రైతు సర్కారే అని బీసీ సంక్షేమ పౌరసరఫరాలశాఖ మంత్రి రంగుల కమలాకర్ ఆశాభావం వ్యక్తం చేసారు. మంగళవారం ఃఖీ కార్యాలయం ప్రారంబానికి సహచర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్ లతో కలసి మంత్రి గంగుల ఢిల్లీ బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగామంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. రేపు మధ్యాహ్నం 12.37 నుంచి 12.47 మధ్య ఃఖీ ఢిల్లీ కార్యాలయం ప్రారంభం అవుతుందని, ముందుగా పార్టీ జెండాను కేసీఆర్ ఆవిష్కరించనున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణలో రైతుల కోసం 24 గంటల కరెంటు ఇస్తున్నారని దేశమంతా ఉచిత కరెంటు ఇవ్వాలని సీఎం భావిస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం 8 సంవత్సరాల కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా నిలబెట్టిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏవైతే రైతుల కోసం పేదల కోసం అనేక కార్యక్రమాలు తీసుకోబడ్డాయో అవన్నీ కూడా దేశ వ్యాప్తంగా అమలు కావాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నారని అన్నారు. పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన రైతు నాయకులు బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభానికి హాజరుకానున్నారని.. బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం కోసం పార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఢిల్లీకి చేరుకుంటున్నారని, ఇదిలా ఉంటే ఢిల్లీలో ప్రత్యేకంగా నిర్మించిన వేదశాలలో రాజశ్యామల యాగం ఇవాళ రేపు యాగం, ప్రత్యేక పూజల్లో కేసీఆర్ పాల్గొంటారని తెలిపారు. మంత్రి గంగుల వెంట మేయర్ సునీల్ రావు, చల్ల హరిశంకర్, నందెల్లి మహిపాల్, సయ్యద్ అంజాద్ ఆలీ వెళ్లారు.

గడువులోగా సాదా బైనామా పత్రాల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు

–ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజయ్ కల్లం

–నూతనంగా రూపొందించిన సాదా బైనామాల క్రమబద్ధీకరణ పుస్తకావిష్కరణ

–నల్సార్ నేతృత్వంలో ఉప కలెక్టర్లు, తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులకు శిక్షణ

అమరావతి డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక గడువును నేపథ్యంలో సాదా బైనామా పత్రాల క్రమబద్ధీకరణకు అర్హులందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజయ్ కల్లం సూచించారు. భూమిని కొనుగోలు చేసినప్పటికీ పట్టాలు పొందని వారు లక్షల్లో ఉన్నారని వారందరూ తమ హక్కు పత్రాలు పొందగలిగేలా ప్రభుత్వం నూతన అవకాశం ఇచ్చిందన్నారు. బైనామా పత్రాల క్రమబద్ధీకరణపై మంగళగిరి భూపరిపాలనా శాఖ చీఫ్ కమిషనర్ కార్యాలయం వేదికగా అన్ని జిల్లాల నుండి ఎంపికచేసిన డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్, ఇతర రెవెన్యూ సిబ్బంది కోసం మంగళవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలోని భూమి హక్కుల కేంద్రం, భూ సర్వే శాఖ సంయిక్త నిర్వహణలో ఈ సదస్సు జరగగా, పూర్తి సమాచారంతో నూతనంగా రూపొందించిన సాదా బైనామాల క్రమబద్ధీకరణ పుస్తకాన్ని అజయ్ కల్లం, భూమి రికార్డులు, సర్వే సెటిల్ మెంట్ కమిషనర్ సిద్ధార్ధ జైన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ కల్లం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరుపేద రైతుల కోసం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయవలసిన బాధ్యత అధికారులదే నన్నారు. ఆర్ఓఆర్ చట్టం నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరణ చేయాలని సూచించారు. భూమి రికార్డులు, సర్వే సెటిల్ మెంట్ కమిషనర్ సిద్ధార్ధ జైన్ మాట్లాడుతూ సాదాబైనామాల క్రమబద్ధీకరణ గ్రామీణ ప్రాంత వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుందన్నారు. 2021 అక్టోబరు మాసాంతంలోపు జరిగిన చిన్న సన్నకారు రైతుల కొనుగోళ్లకు మాత్రమే క్రమబద్ధీకరణ చేయగలుగుతామన్నారు. కొనుగోలు చట్టాలకు భిన్నంగా, భూ హక్కుల వివాదం ఉంటే సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేయటం సాధ్యం కాదన్నారు. రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమన్ని పూర్తి స్థాయి లో సద్వినియోగం చేసుకుని జిల్లా, డివిజన్, మండల స్థాయిలో తిరిగి శిక్షణ కార్యక్రమల్ని నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, అర్ఓఆర్ చట్టం, నియమ భరితంగా క్రమబద్ధీకరణ విధానం తదితర అంశాలను భూ చట్టాల నిపుణులు, న్యాయవాది సునీల్ తెలియజేశారు. సాదాబైనామాపై వచ్చిన కోర్టు తీర్పులను న్యాయవాది సురేష్ వివరించారు. భూపరిపాలన సంయిక్త కార్యదర్శి జి గణేష్ కుమార్, గుంటూరు సంయిక్త కలక్టర్ జి.రాజకుమారి, సిఎంఆర్ ఓ పిడి పి. రచన, సర్వే అకాడమీ వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ విఎస్ఎన్ కుమార్, నల్సార్ లా యూనివర్సిటీ ఆచార్యులు, హైకోర్టు పాల్గొన్నారు.

భారత్ నుంచి ఏ దేశం కూడా ఒక్క అంగుళం భూమిని కూడా స్వాధీనం చేసుకోలేదు

– కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు

న్యూ డిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు భారత్ నుంచి ఏ దేశం కూడా ఒక్క అంగుళం భూమిని కూడా స్వాధీనం చేసుకోలేరని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్లోని ఎల్ఎసి వెంబడి భారత్ చైనా దళాల మధ్య జరిగిన ఘర్షణలపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఈ కామెంట్స్ చేశారు.

1962 భారత్–చైనా యుద్ధంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. 1962లో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందని చెప్పారు. చైనా దూతల నుంచి కాంగ్రెస్ నేతలు డబ్బులు తీసుకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ డబ్బును రాజీవ్ గాంధీ ఫౌండేషన్ కోసం ఖర్చు చేశారని విమర్శించారు.రాజీవ్ గాంధీ ఫౌండేషన్ యొక్క ఈఅఖీం ళివిదేశీ కాంట్రిబ్యూషన్ (నియంత్రణ) చట్టంరి రద్దుపై ప్రశ్నలను నివారించడానికి కాంగ్రెస్ పార్లమెంటులో సరిహద్దు సమస్యను లేవనెత్తిందని అమిత్ షా పార్లమెంట్ హౌస్ వెలుపల విలేకరులను ఉద్దేశించి అన్నారు.రాజీవ్ గాంధీ ఫౌండేషన్ (ఖీఉఈ) చైనా రాయబార కార్యాలయం నుండి ? 1.35 కోట్లు పొందిందని ఆరోపించారు. ఇది ఎఫ్సిఆర్ఎ నిబంధనల ప్రకారం లేనందున దాని రిజిస్ట్రేషన్ను రద్దు చేసినట్లు తెలిపారు.నెహ్రూకు చైనాపై ఉన్న ప్రేమ కారణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్కు శాశ్వత స్థానం దక్కకుండా పోయింది' అని అమిత్ షా సంచలన కామెంట్స్ చేశారు.భారత సైనికుల పరాక్రమాన్ని అమిత్ షా ప్రశంసించారు. నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాని.. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు మా భూమిలో ఒక్క అంగుళం కూడా ఎవరూ కబ్జా చేయలేరని అమిత్ షా అన్నారు.

పింఛనుదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త

– జనవరి 1 వ తేది నుండి రూ.2500 నుంచి రూ.2750కి పెంపు

–మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయం

అమరావతి డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆంధ్రప్రదేశ్ లో పింఛనుదారులకు పెన్షన్ మొత్తాన్ని వచ్చే నెల నుంచి ప్రస్తుతం ఉన్న రూ.2500 నుంచి రూ.2750కి పెంచుతూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీని ఫలితంగా 62. 31 లక్షల మంది పెన్షన్దారులకు మేలు జరుగుతుంది. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి పెంచిన పెన్షన్ అమలు కానుంది. ఈ మేరకు మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా పెన్షన్ పెంపుపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఇస్తున్న రూ. 2500 పెన్షన్ను వచ్చే నెల నుంచి రూ. 2750కి పెన్షన్ పెంచింది. కాగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఈ మేరకు వైఎస్ జగన్ ఈ మేరకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న 2000 రూపాయల పెన్షన్ ను దశలవారీగా రూ. 3000కి పెంచుకుంటూ పోతామని తెలిపారు. అందుకు తగ్గట్టే అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరం 2020లో 2000 రూపాయలు ఉన్నగా పెన్షన్ను 2250 చేశారు. ఆ తర్వాత దీన్ని 2021లో రూ. 2500 చేశారు. వచ్చే ఏడాది నుంచి రూ. 2750 చేయనుంది.

మరొకవైపు వైఎస్సార్ పశుబీమా పథకం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్లు ఫౌండేషన్ స్కూళ్లలో స్మార్ట్ టీవీ రూమ్లను నాడు?నేడు ద్వారా నిర్మించే ప్రతిపాదనకు వైఎస్ జగన్ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.

ప్రధానంలో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పెన్షన్ లబ్ధిదారులపైనే వైసీపీ ఆశలు పెట్టుకుంది. మొత్తం 61 లక్షల మందికి ప్రతి నెలా 1నే పెన్షన్ అందేలా చేస్తోంది. వలంటీర్లు ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దే బయోమెట్రిక్ తీసుకుని పెన్షన్ అందజేస్తోంది. ఈ నేపథ్యంలో వీరంతా వచ్చే ఎన్నికల్లో గంపగుత్తగా తమకు ఓట్లేస్తారని వైసీపీ భారీ ఆశలే పెట్టుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం ఇస్తున్న రూ.2500 పెన్షన్ను రూ.2750కి పెంచుతూ జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

800 మిలియన్లకు పైగా బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద 'కనెక్ట్' దేశంగా భారతదేశం -కంద్ర సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13800 మిలియన్లకు పైగా బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద 'కనెక్ట్' దేశంగా భారతదేశం అవతరించిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. నిన్న జరిగిన ఇండియా ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరమ్ 2022 ముగింపు సమావేశంలో శ్రీ రాజీవ్ చంద్రశేఖర్ ప్రసంగించారు. 'సాధికారత కలిగిన భారతదేశం అభివృద్ధికి సాంకేతిక వినియోగం' అనే అంశంపై సమావేశం జరిగింది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి శ్రీ ఆల్కేష్ కుమార్ శర్మ,ఇతర ప్రముఖులు సమావేశానికి హాజరయ్యారు.

ముగింపు సమావేశంలో మాట్లాడిన శ్రీ చంద్రశేఖర్ దేశంలో 800 మిలియన్లకు పైగా బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం వినియోగిస్తున్నారని అన్నారు. 800 మిలియన్లకు పైగా బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులతో ప్రపంచంలోనే అతిపెద్ద 'కనెక్ట్' దేశంగా భారతదేశం గుర్తింపు పొందిందని అన్నారు. 5జి మరియు భారత్ నెట్ అందిస్తున్న అతి పెద్ద గ్రామీణ బ్రాడ్‌బ్యాండ్ నెట్ వర్క్ ను 1.2 బిల్లియన్లకు పైగా ప్రజలు వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రపంచ ఇంటర్నెట్ రంగంలో ఇంత పెద్ద సంఖ్యలో భారతదేశం మాత్రమే వినియోగదారులను కలిగి ఉందని మంత్రి వివరించారు. పరిస్థితికి అనుగుణంగా సాంకేతిక ఆవిష్కరణలు తీసుకువస్తున్నామని దీనికి అనుగుణంగా నియంత్రణ విధానాలను రూపొందిస్తున్నామని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ గ్లోబల్ స్టాండర్డ్ సైబర్ లా వ్యవస్థ మూడవ దశలో సంబంధిత వర్గాలు పాల్గొంటాయని పేర్కొన్న మంత్రి దీనివల్ల భారతదేశ ఇంటర్నెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ఆర్థిక పురోభివృద్ధికి సహకరిస్తుందని అన్నారు.

ఆర్థిక వ్యవస్థ భారతదేశంలో అభివృద్ధి చెందిన విధంగా దక్షిణ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను డిజిలీకరణ చేయలేక పోయాయని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. ఈ రంగంలో ప్రపంచ దేశాలకు అవసరమైన సహకారం, సాంకేతిక అంశాలను అందించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. గుర్తింపు ప్రమాణీకరణ అంశంలో భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా అవతరించిందని అన్నారు. తమ ఆర్థిక వ్యవస్థలను డిజిటల్ ఆర్థిక వ్యవస్థలుగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న అన్ని దేశాలకు భారతదేశం సహకరిస్తుందని జీ20 అధ్యక్ష హోదాలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించిన అంశాన్ని మంత్రి గుర్తు చేశారు. భారతదేశ తరహాలో పరిపాలన సాగించాలని భావిస్తున్న అన్ని దేశాలకు భారతదేశం అండగా ఉంటుందని అన్నారు. అనేక ప్రయత్నాలు జరిగిన తర్వాత భారతదేశం తన ఇంటర్నెట్ వ్యవస్థకు బహుముఖ రూప వ్యవస్థగా అభివృద్ధి చేయడంలో విజయం సాధించిందని మంత్రి పేర్కొన్నారు. రానున్న సంవత్సరాల్లో బహుముఖ రూప వ్యవస్థ కేవలం మేధావుల చర్చకు పరిమితం కాకుండా మరింత వృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలో ఇంటర్నెట్ వినియోగం మరింత పెరగాలని అన్నారు. సురక్షిత, నమ్మదగిన వినూత్న ఆవిష్కరణలు, జవాబుదారీతనం వృద్ధికి దోహదపడతాయని అన్నారు. డిజిటల్ విధానాలు నమ్ముతున్న ప్రజలకు వ్యవస్థకు జవాబుదారీగా ఉండాలని మంత్రి అన్నారు.

డిజిటల్ అక్షరాస్యతలో భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి శ్రీ ఆల్కేష్ కుమార్ శర్మ అన్నారు. డిజిటల్ రంగంలో అవసరమైన నైపుణ్య అభివృద్ధికి డిజిటల్ ఇండియా మిషన్ కృషి చేస్తుందని అన్నారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో సాధించిన అభివృద్ధితో నవ భారతదేశ నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని ప్రతి ఒక్కరికి కనెక్షన్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో 'సాధికారత కలిగిన భారతదేశం అభివృద్ధికి సాంకేతిక వినియోగం' అనే అంశంపై ఇండియా ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరమ్ 2022 జరిగిందని అన్నారు. దీనివల్ల లక్ష్య సాధన దిశలో భారతదేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని శ్రీ ఆల్కేష్ కుమార్ శర్మ అన్నారు. గోప్యత, రక్షణ, డేటా, భద్రత, సంరక్షణ అంశాలపై పదునైన చట్టాలు రూపొందించాలని నిర్ణయించామని ఆయన అన్నారు. రాబోయే మూడేళ్లలో ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారించి పని చేస్తున్నామని ఆయన తెలిపారు. ఐక్యరాజ్య సమితి ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరమ్ కి అనుబంధంగా ఇండియా ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరమ్ పనిచేస్తోంది. ఇంటర్నెట్ రంగంతో సంబంధం కలిగిన వివిధ వర్గాలను ఒక వేదిక పైకి తీసుకు రావడానికి ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరమ్ కృషి చేస్తోంది. వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులను ఒక వేదిక పైకి తెచ్చి ఇంటర్నెట్ సంబంధిత విధాన నిర్ణయాలు తీసుకోవడానికి ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరమ్ సహకారం అందిస్తోంది.

25 నుండి భారతీయ భీం సేన జాతీయ సదస్సు

సూర్యాపేట డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); 25 26 27 తేదిలలో రాజస్థాన్ లోని జై పూర్ లో భారతీయ భీం సేన జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు భారతీయ భీమ్సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రమల రాములు తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల సంఘం కార్యాలయంలో జాతీయ భారతీయ భీమ్సేన సదస్సు కరపత్రాన్ని ,పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ భీమసేన 1968లో ఏప్రిల్ 29న నిర్మించడం జరిగిందని, అంబేద్కర్ మూలే ఆశయాలను నెరవేర్చాలని లక్ష్యంతో ఏర్పడిన ఈ సంఘానికి బత్తుల శ్యాసుందర్ గారు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 54 సంవత్సరాల కాలం గడిచిన సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి జిల్లా రాష్ట్ర జాతీయ మరి మండల స్థాయి నాయకులందరూ కూడా ఈ కార్యక్రమంలో హాజరవుతున్నారు బత్తుల శ్యామ్ సుందర్ ఆలోచన విధానాన్ని అమలుపరచడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారు ఒకే జాతి బిడ్డలుగా అమ్మ రాజ్యానికి వారసులుగా ఈ దేశ మూలభారత్ కు వారసులుగా దేశాన్ని రాష్ట్రాలను ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలు మాత్రమే పరిపాలించాలని లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యమం లో సల్వాది మల్లన్న,జంగం కర్ణాకర్ ,సిలువేరు నరసింహారావు, కొచ్చర్ల మధు తదితరులు పాల్ గొన్నారు.

పాక్‌ను వీడిందుకు సిద్ధంగా ఉన్న అత్యధిక ప్రజలు: ఓ సర్వేలో వెల్లడి

న్యూ డిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):పాక్ లో రాజకీయ అనిశ్చితి.. ఆర్థిక సంక్షోభం.. నిరుద్యోగం నానాటికి పెరిగి పోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయి. దీనికితోడు పాక్ లో ఉగ్రవాదం పెచ్చు మీరుతుండటంతో వారంతా భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పాక్ ను వీడిందుకు అత్యధిక ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఓ సర్వేలో వెల్లడైంది.

బెలూచిస్థాన్.. ఖైబర్.. సింధ్ ప్రావిన్సులలో అత్యధికంగా ప్రజలు తమ దేశాన్ని వీడి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ నిర్వహించిన ఆన్ లైన్ సర్వేలో వెల్లడించారు. 15 ఏళ్లు పైబడిన 20 వేల 548 సర్వేలో పాల్గొనగా వీరిలో 37శాతం మంది వీలైతే దేశం విడిచిపోవడానికి సిద్ధమేనని పేర్కొన్నారు. ఇటీవల కాశ్మీర్ విషయంలో భారత్–పాక్ మధ్య తరుచూ ఉద్రిక్తతలు నెలకొంటున్న నేపథ్యంలో పీవోకేలోని 44శాతం మంది ప్రజలు అక్కడ నుంచి తరలి పోవాలని భావిస్తున్నారని వెల్లడించారు.

ఇండియా.. పాకిస్థాన్ దేశాలకు ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ ఇరుదేశాల మధ్య ఎంతో వ్యత్యాసం నెలకొంది. పాక్ లో నేటికి రాజకీయ.. ఆర్థిక అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. మరోవైపు భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ ముందుకెళుతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదానికి కేరాఫ్ గా నిలుస్తుండటమే ఆ దేశంలోని అనిశ్చితికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.పాకిస్తాన్లో ఇప్పటి వరకు ఒక్క ప్రధాని కూడా పూర్తి స్థాయి పదవీలో ఉండ లేదంటే అక్కడి రాజకీయాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. పాక్ ఆర్మీ తరుచూ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటూ ప్రభుత్వాన్ని కూల్చడం అక్కడ ఆనవాయితీగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలన గాడి తప్పడంతో పాకిస్తాన్లో అభివృద్ధి కుంటుపడుతుంది.దీనికితోడు పాకిస్థాన్ పాలకులు తమ ప్రజల గురించి ఆలోచించకుండా నిత్యం కశ్మీర్ జపం చేస్తూ భారత్ తో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఈ నేపథ్యంలోనే భారత్ తో పాక్ సంబంధాలు తరుచూ క్షీణిస్తున్నాయి. ఇది కూడా పాకిస్థానీయులకు భారత్ లో అవకాశాలు లేకుండా చేస్తోందనే వాదనలు విన్పిస్తున్నాయి.భారత్–పాక్ రెండు దేశాలకు కూడా స్వాతంత్ర్యం ఒకే సమయంలో వచ్చింది. బ్రిటీష్ పాలకులు కుట్ర కారణంగా పాకిస్తాన్ భారత్ నుంచి విడిపోయి ప్రత్యేక దేశంగా అవతరించిన సంగతి అందరికీ తెలిసిందే. భారత్ కంటే ఒక రోజు ముందే పాకిస్థాన్ కు స్వాతంత్ర్యం రాగా ఆ దేశం కూడా ఇటీవలే 75వ రిపబ్లిక్ డే ఉత్సవాలను జరుపుకుంది.

చైనా దాడి విషయంలో ప్రధాని మోదీ విభిన్న స్టోరీ వినిపిస్తారు

– ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ఎద్దేవా

న్యూఢిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: అరుణాచల్ ప్రదేశ్లోని తవాంగ్ సెక్టార్ వద్ద డిసెంబర్ 9న భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణ వ్యవహారం వెలుగుచూసిన అనంతరం బీజేపీ ప్రభుత్వంపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ విరుచుకుపడ్డారు. చైనా గత అనుభవాల నుంచి నేర్చుకుందని ప్రధాని చైనా దాడి విషయాన్ని ఎప్పటికీ అంగీకరించరని దుయ్యబట్టారు. భారత భూభాగంపై చైనా దాడి విషయంలో ప్రధాని మోదీ తన మీడియా ద్వారా విభిన్న స్టోరీ వినిపిస్తారని ఎద్దేవా చేశారు.2022 ఆగస్టులో చైనా అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులో దళాలను 75 శాతం పెంచిందని ఓవైసీ పేర్కొన్నారు. దోక్లాం, దెసాంగ్, గల్వాన్, డెమ్చోక్ల్లో అనుభవాల నుంచి చైనా నేర్చుకుందని, కానీ ప్రధాని మోదీ మాత్రం ఈ దాడిని ఎన్నటికీ అంగీకరించరని, పైగా తన మీడియా స్నేహితుల ద్వారా డ్రాగన్ దాడికి భిన్న భాష్యాలు చెబుతారని ఓవైసీ ట్వీట్ చేశారు. తవాంగ్ సెక్టార్లో చైనా, భారత్ సైనికుల ముఖాముఖి తలపడిన ఘటనలో ఇరు దేశాల సైనికులకు గాయాలయ్యాయని భారత సైన్యం ఓ ప్రకటనలో పేర్కొంది.కాగా చైనా దాడిపై తాను వాయిదా తీర్మానం ప్రవేశపెడతానని ఏఐఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు. అరుణాచల్ ప్రదేశ్లో భారత్ బలగాలను ఎందుకు తగినంతగా మోహరించలేదని ఓవైసీ ప్రశ్నించారు. దోక్లాం, లడఖ్లో గతంలో డ్రాగన్ దుందుడుకు చర్యల అనుభవాల నేపథ్యంలోనూ మన బలగాలను అరుణాచల్ ప్రదేశ్లో ఎందుకు అధిక సంఖ్యలో మోహరించేలా చర్యలు చేపట్టలేదని మోదీ సర్కార్ను నిలదీశారు.

ప్రీతిని డాక్టర్ చేసే బాధ్యత మాది- మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 13:మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం కారంతండాకు చెందిన పేదింటి గిరిజన బిడ్డ ప్రీతి ఎంతో కష్టపడి ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ అనారోగ్యంతో ఆమె తండ్రి సభావాత్ శంకర్ నాయక్ మృతి చెందటం, బతుకుదెరువు కోసం తల్లి శాంతిభాయి వలస వెళ్లడం, కడు పేదరికం కారణంగా ప్రీతి వైద్య విద్యను అభ్యసించలేకపోతుందని తెలిసిన వెంటనే మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆమెకు అండగా నిలవాలని భావించారు. మంగళవారం ప్రీతిని తమ సిబ్బంది ద్వారా హైదరాబాద్ లోని తమ క్యాంప్ కార్యాలయానికి పిలిపించారు. ప్రీతి విద్యాభ్యాసం, పట్టు వదలకుండా ఆమె మెడిసిన్ సాధించిన విధానాన్ని మంత్రి తెలుసుకున్నారు. ఒకవైపు పేదరికం బాధిస్తున్నా వైద్యురాలు అవ్వాలనే ఆమె తపన మంత్రిని ఎంతో కదిలించింది.

అన్ని సౌకర్యాలు, ఆర్థిక వెసులుబాటు ఉన్నప్పటికీ మెడిసిన్ సాధించడం ఎంతో కష్టమని, తండ్రి మృతిచెందిన తల్లి కూలీ పని చేస్తున్నా, పేదరికం వేధిస్తున్నా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో మెడిసిన్ సీటు సాధించినందుకు మంత్రి అభినందించారు. ఆర్థిక అవకాశాలు లేక చదువును ఆపాల్సిన అవసరం లేదని తెలిపారు. మెడిసిన్ పూర్తి చేసే వరకు శాంతా నారాయణ గౌడ్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్ని విధాలా అండగా ఉంటామని, ఆమె చదువుకు అయ్యే ప్రతి పైసా ఖర్చును తామే భరిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం వేధిస్తున్న మొక్కవోని దీక్షతో ఎంబీబీఎస్ సాధించిన ప్రీతిని శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీహిత, ట్రెజరర్ శ్రీ హర్షిత, డా. వంశీ అభినందించారు.

ఈనెల 17న ఢిల్లీలో అమరావతి పరిరక్షణ సమితి ధర్నా..

అమరావతి: డిసెంబర్ 13:అమరావతి పరిరక్షణ సమితి రాజధాని అమరావతి పరిరక్షణ ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేసేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. మూడు రాజధానులపై ఏపీ ప్రభుత్వం ప్రకటన చేసి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఢిల్లీ వేదికగా నిరసనలు తె

శ్రీనివాస సేతు పనులు పూర్తి చేయాలి : టీటీడీ ఈవో

తిరుపతి డిసెంబర్ 13: శ్రీనివాస సేతు పనులు త్వరగా పూర్తి చేయాలని టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనంలో మంగళవారం తిరుపతి మున్సిపల్ కమిషనర్ కుమారి అనుపమ అంజలితో కలిసి ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీనివాస సేతు పనులు ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కూడా జనవరి చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.

మూడవ దశలో నిర్మాణంలో ఉన్న దాదాపు 60 మీటర్ల స్టీల్ గర్డర్ లను జనవరి 31వ తేదీకి నాటికి ఏర్పాటు చేయాలన్నారు. డెక్స్ ల్యాబ్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రామానుజ సర్కిల్, సుబ్బలక్ష్మి విగ్రహం , రేణిగుంట రోడ్డు , తిరుచానూరు రోడ్డు వైపు జరుగుతున్న పనుల గురించి చర్చించారు.

పాదాచారులు నడిచేందుకు అనువుగా పేవ్ మెంట్ , కాలువలను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ఎఫ్ ఎ అండ్ సీ ఏవో బాలాజీ, సీఈ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎస్ఈ మోహన్, తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ జిఎం చంద్రమౌళి ,అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సవరణ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ఇవాళ రాజ్యసభలో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సవరణ బిల్లు 2022కు మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ సర్కార్.. ఎస్టీలకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో గతంలోనే తీర్మానం చేసినట్లు లింగయ్య యాదవ్ వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ హక్కుల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్సీల ప్రయోజనాల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దళిత బంధు పథకం కింద దళిత కుటుంబాలకు తమ ప్రభుత్వం పది లక్షల ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలకు ఆ పథకాన్ని అందజేయాలని తమ ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు.

ప్రతి నియోజకవర్గంలో 600 కుటుంబాలకు దళిత బంధు పథకం అమలు అవుతోందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి తండాకు, దళితవాడకు నీళ్లు అందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి ఎస్సీ, ఎస్టీలకు ఆసరా ఫించన్ల ఇస్తున్నట్లు చెప్పారు. ఆసరా ఫించన్ల ఎంతో ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టిన అన్నీ స్కీమ్‌లను కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల కోసం అమలు చేయాలని లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

సమస్యా పరిష్కార సూచీలో వరుసగా నాలుగో నెల నవంబర్‌లో అగ్రస్థానంలో నిలిచిన యుఐడిఎఐ

న్యూఢిల్లీ, డిసెంబర్ 13నవంబర్ 2022 నెలకు పాలనా సంస్కరణలు ప్రజా సమస్యల పరిష్కార విభాగం (డిఎఆర్‌పిజి) ఇటీవలే ప్రచురించిన నివేదిక ప్రకారం గ్రూప్ ఎ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, స్వయం ప్రతిపత్తి సంస్థలలో భారత విశిష్ట ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ)కు ప్రజా సమస్యల పరిష్కారంలో మరొకసారి తొలిర్యాంకును ప్రదానం చేశారు. ఈ ర్యాంకింగుల్లో యుఐడిఎఐ వరుసగా నాలుగవ నెలలో అగ్రస్థానంలో నిలిచింది.

యుఐడిఎఐ కొత్త ఓపెన్ సోర్స్ సిఆర్ఎం (కస్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్) వ్యవస్థ వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరిచి, నివాసితులకు సేవలను అందిస్తోంది. ఈ వ్యవస్థకు ఫోన్ కాల్, ఇ-మెయిల్, చాట్‌బాట్, వెబ్ పోర్టల్, సోషల్ మీడియా, లేఖ, సమస్యలను నమోదు చేయడానికి వెళ్లడం, ట్రాక్ చేసి, సమర్థవంతంగా పరిష్కరించడానికి తోడ్పాటునిచ్చే సమర్థత కలిగిన వ్యవస్థ ఉంది.

నూతన సిఆర్ఎం వ్యవస్థ ద్వారా యుఐడిఎఐ కేంద్రీకృత పరిష్కార నిర్వహణ యంత్రాంగం దిశగా కదిలుతోంది. యుఐడిఎఐ కేంద్ర కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయాలు (ఆర్ఓలు) సిఆర్ఎం కేసులను సృష్టించి, వివిధ మార్గాల ద్వారా సామాన్య ప్లాట్‌ఫాంను ఉపయోగిస్తున్నాయి.

యుఐడిఎఐ నూతనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ (ఎఐ-ఎంఎల్) ఆధారిత చాట్‌బోట్ - ఆధార్ మిత్రా కూడా పౌరులకు ప్రాచుర్యం పొందడమే కాక ప్రముఖ సినీ తార ప్రజాదరణ పొందిన టీవీ క్విజ్ షోలో కూడా చోటు చేసుకుంది. రోజువారీ ఆధార్ మిత్రపై 30 వేల సంభాషణలు జరుగుతున్నాయి, అది త్వరలోనే 50వేలు దాటవచ్చని భావిస్తున్నారు.

నూతన చాట్‌బాట్ - చెక్ ఆధార్, ఎన్‌రోల్‌మెంట్/ తాజాపరిచే స్థితి, ట్రాకింగ్ ఆఫ్ ఆధార్ పివిసి కార్డ్ స్థితి, ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ ప్రాంతం తదితరాలకు సంబంధించిన సమాచారం వంటి అదనపు లక్షణాలను కలిగి ఉంది. ప్రజలు తమ సమస్యలను ఆధార్ మిత్రపై నమోదు చేసుకొని, ట్రాక్ చేసుకోవచ్చు. ఆధార్ మిత్ర ఇంగ్లీషు, హిందీ భాషలలో అందుబాటులో ఉంది.

యుఐడిఎఐ ప్రజలకు సరళమైన జీవన సౌలభ్యాన్ని అందించేందుకు నిరంతరం పని చేయడమే కాక తన సమస్యా పరిష్కార యంత్రాంగాన్ని మరింత సమర్థవంతమైన సేవలను అందించేలా బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉంది.

ఏకే గుప్తాను సన్మానించిన మజ్దూర్ యూనియన్

-కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఖమ్మం, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఏకే గుప్తా మంగళవారం ఖమ్మం రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు. పలు సమస్యలపై ప్రశ్నించారు. అనంతరం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ మధిర బ్రాంచ్ చైర్మన్ డి. వెంకట్ ఆధ్వర్యంలో డివిజనల్ రైల్వే మేనేజర్ గుప్తాను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మధిర బ్రాంచ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అందుకు రైల్వే మేనేజర్ గుప్త సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ జి. శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఎస్ కె ముస్తాఫా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు పిల్లల్లో నైపుణ్యాన్ని పెంచుతాయి

-నేటి నుండి మూడు రోజుల పాటు జరిగే ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి

- రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో మంత్రి పువ్వాడ

ఖమ్మం, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర సర్కారు కృషి చేస్తున్నదని, తద్వారా విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహం అందిస్తున్నదని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రం ప్రకాశ్ నగర్ లోని సెయింట్ జోసెఫ్ పాఠశాల వేదికగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శన వేదికగా నిలుస్తాయని అన్నారు. చిన్న పిల్లలు అయినా గొప్ప ఆలోచనలతో తమ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రదర్శనలలో పాల్గొన్నారని వారందరినీ ప్రశంసించారు. ఆవిష్కరణలు అనేవి ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చేవిగా ఉండాలని అప్పుడే ప్రజలకు ఉపయోగ పడటమే కాకుండా అవిష్కరణలకు గుర్తింపు వస్తుందన్నారు. విద్యార్థుల తమ ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ప్రజల సమస్యల పరిష్కారానికి సులువైన యాంత్రిక పరికరాలు ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను సాంకేతిక పరిజ్ఞానంతో సులువుగా పరిష్కరించే విధంగా నూతన ఆవిష్కరణలు అవిష్కరిస్తే తగిన గుర్తింపు పొందుతారని తెలియజేశారు. పాఠ్యాంశంలోని అంశాలే కాకుండా కొత్త అంశాలతో ప్రయోగాలను ప్రదర్శించేందుకు వారికి కొత్త ఆలోచనలకు నాంది అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో భవిష్యత్‌లో కొత్తదనంతో ప్రయోగాలను ప్రదర్శించడానికి విద్యార్థులు ఆసక్తి చూపించడానికి మంచి వేదిక అన్నారు. ఇలాంటి ప్రదర్శనలకు విద్యార్థులను ఉపాధ్యాయులు తగిన ప్రోత్సహం అందించాలని, సైన్స్, గణితం విషయాలకు సంబంధించిన ప్రయోగాలతో వారికి కావాల్సిన సలహాలు అందిస్తే వారి నైపుణ్యాన్ని మరింత పదును పెట్టే మంచి ఆలోచనలకు పునాదులు వేస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన సుమారు 478 ప్రదర్శనలు వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించారు.విజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని అద్భుత ఆవిష్కరణలు చేసిన చిన్నారులందరికీ అభినందనలు తెలిపారు. 50వ జవహర్‌లాల్ నెహ్రూ రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శన -2022 ను జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ సైన్స్, మ్యాథ్స్ ఎన్విరాల్‌మెంట్ ఎగ్జిబిషన్ ఈ సారి నుంచి రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనగా రూపాంతరం చెందిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, సూడా చైర్మన్ విజయ్, డిఈవో, ఎంఈవో లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు, చింతపల్లి ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్ర ఓమాల్లో పాల్గొన్నారు. కూసుమంచి మండలంలోని ధర్మతండా, కూసుమంచి, జుజులరావుపేట, జక్కెవల్లి తదితర గ్రామాలను సందర్శించారు. ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ ముమ్మా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఖమ్మం నగర కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, ఖమ్మం రూరల్ మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సూతగాని ఉపేందర్, గునిగండి రమేష్, తుమ్మల సురేష్, యువనేత గోపి, కొప్పుల చంద్రశేఖర్, మద్ది మల్లారెడ్డి, కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ముదిరెడ్డి కేశవరెడ్డి, బారి వీరభద్రం, వైపాల్, కొత్తా పుల్లారెడ్డి, అభిరామ్, సర్పంచ్ జర్పుల బిక్లం, కొత్తా జీవన్ రెడ్డి, కందాల రవి, పాపిరెడ్డి, లక్ష్మారెడ్డి, భూక్యా వెంకన్న, ఉప్పయ్య, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, పండిట్ ఉన్నారు.

నేడు అహమదాబాద్‌లో నిర్వహించే ప్రముఖ్ స్వామి మహారాజ్ శతాబ్ది మహోత్సవ్

ప్రారంభిక కార్యక్రమంలో పాలుపంచుకోనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 13ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అహమదాబాద్ లో 2022 డిసెంబర్ 14వ తేదీ నాడు సాయంత్రం 5:30 గంటల కు ప్రముఖ్ స్వామి మహారాజ్ శతాబ్ది మహోత్సవ్ తాలూకు ప్రారంభ కార్యక్రమం లో పాలుపంచుకోనున్నారు.

పరమ పూజనీయుడు ప్రముఖ్ స్వామి మహారాజ్ ఒక మార్గదర్శి మాత్రమే కాకుండా భారతదేశం అంతటా మరియు ప్రపంచ వ్యాప్తం గా అసంఖ్యాకుల జీవనం పై ప్రభావాన్ని ప్రసరించినటువంటి గురువు కూడాను. ఒక మహా ఆధ్యాత్మిక నేత గా ఆయన కు విస్తృతమైన ఆదరణ కు, అభిమానాని కి పాత్రుడు అయ్యారు.

ఆయన తన జీవనాన్ని ఆధ్యాత్మిక వాదాన్ని సేవించడానికి మరియు మానవ జాతి కి సమర్పణం చేసివేశారు. బిఎపిఎస్ స్వామినారయణ్ సంస్థ నాయకుని గా ఆయన అనేక సాంస్కృతిక కార్యక్రమాల కు, సామాజిక కార్యక్రమాల కు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల కు ప్రేరణ ను ఇచ్చి, లక్షల కొద్దీ ప్రజల కు సంరక్షణ ను అందించారు.

హెచ్ హెచ్ ప్రముఖ్ స్వామి మహారాజ్ శత జయంతి సంవత్సరం లో, ప్రపంచం లో అనేక దేశాల ప్రజలు ఆయన జీవనాన్ని మరియు ఆయన ప్రయాసల ను ఒక ఉత్సవం గా జరుపుకొంటున్నారు. ప్రపంచం అంతటా ఏడాది పొడవునా సాగిన ఉత్సవాలు బిఎపిఎస్ స్వామినారాయణ్ సంస్థ ప్రపంచ వ్యాప్త ప్రధాన కార్యాలయం నెలకొన్న శాహీబాగ్ లోని బిఎపిఎస్ స్వామినారాయణ్ మందిర్ ఆధ్వర్యం లో నిర్వహించేటటువంటి 'ప్రముఖ్ స్వామి మహారాజ్ శతాబ్ది మహోత్సవ్' తో ముగియనున్నాయి.

ఈ మహోత్సవ్ ను ఒక నెల రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది. అహమదాబాద్ లో 2022 డిసెంబర్ 15వ తేదీ మొదలుకొని 2023 జనవరి 15వ తేదీ వరకు ప్రతి రోజూ జరిపే కార్యక్రమాలు, ప్రత్యేక ఇతివృత్తం తో కూడిన ప్రదర్శన లు, ఆలోచనల ను రేకెత్తించేటటువంటి మండపాల వంటివి ఈ మహోత్సవ్ లో చోటు చేసుకోనున్నాయి.బిఎపిఎస్ స్వామినారాయణ్ సంస్థ ను శాస్త్రీజీ మహారాజ్ 1907వ సంవత్సరం లో స్థాపించారు. వేద ప్రబోధాల పై ఆధారపడి మరి ఆచరణాత్మక ఆధ్యాత్మిక వాదం తాలూకు మూలస్తంభాల దన్ను తో స్థాపించిన బిఎపిఎస్ నేటి కాలం లో సామాజికం గా, నైతికం గా, ఆధ్యాత్మికం గా ఎదురవుతున్నటువంటి సవాళ్ళ ను పరిష్కరించడం కోసం విరివి గా పాటుపడుతున్నది. విశ్వాసం, ఏకత్వం మరియు స్వార్థ రహితమైన సేవ అనే విలువల ను కాపాడడం బిఎపిఎస్ ధ్యేయం గా ఉంది.

అలాగే జీవనం లో అన్ని రంగాల కు చెందిన ప్రజల యొక్క ఆధ్యాత్మికమైన అవసరాల, సాంస్కృతికపరమైన అవసరాల, భౌతిక అవసరాల మరియు భావోద్వేగ భరిత అవసరాల ను తీర్చడం కోసం బిఎపిఎస్ తన వంతు కృషి ని చేస్తున్నది. ప్రపంచ వ్యాప్త సంపర్కం మరియు ప్రయాస ల ద్వారా ఈ సంస్థ మానవతాపూర్వక కార్యకలాపాల ను సైతం భుజానికి ఎత్తుకొంటున్నది.

అంధ్రప్రదేశ్‌కు ఒక్కటే రాజధాని

- రాజ్యసభ సాక్షిగా తేల్చి చెప్పిన కేంద్ర ప్రభుత్వం

న్యూ ఢిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ కు ఒక్కటే రాజధాని అని కేంద్రప్రభుత్వం పేర్కొంది. రాజ్యసభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి రూ. 2,500 కోట్లు ఇచ్చామని కేంద్రం వెల్లడించింది. ఏపీ కి నూతన రాజధాని నిర్మాణానికి నిధులు ఇచ్చామనే తప్ప.. రాజధానులకు కాదని కేంద్రమంత్రి పంకజ్‌చౌదరి చెప్పలేదు. ఏపీ విభజన చట్టం హామీల అమలు, అందిస్తున్న సాయంపై ఎంపీ కనకమేడల ప్రశ్నకు కేంద్రమంత్రి పంకజ్‌చౌదరి లిఖితపూర్వక జవాబు ఇచ్చారు. విభజన చట్టంలోని నిబంధనలు, నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారమే ఏపీకి ఆర్థికసాయం అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

మూడేళ్లలో ఏపీలో నిర్మించింది 5 ఇళ్లు మాత్రమే

న్యూఢిల్లీ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీ లో మూడేళ్లలో నిర్మించింది 5 ఇళ్లు మాత్రమేనన్న కేంద్రం పేర్కొంది. లోక్‌సభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 2019 నుంచి మూడేళ్లలో పీఎంఏవై పథకం కింద ఏపీలో 5 ఇళ్లు మాత్రమే నిర్మించినట్లు కేంద్రం తెలిపింది. పీఎంఏవై కింద ఆయా రాష్ట్రాల్లో నిర్మించిన ఇళ్ల వివరాలపై లోక్‌సభలో సభ్యుల ప్రశ్నకు కేంద్రమంత్రి నిరంజన్‌జ్యోతి సమాధానం ఇచ్చారు. ఏపీకి 2016 నుంచి 1,82,632 ఇళ్లను కేటాయించామని కేంద్రం పేర్కొంది. 2016 నుంచి ఏపీలో 46,726 ఇళ్ల నిర్మాణం జరిగిందని కేంద్రం తెలిపింది. గత మూడేళ్లలో కేవలం 5 ఇళ్లు మాత్రమే నిర్మించారని కేంద్రం తెలిపింది. మిగతా 46,721 ఇళ్లు టీడీపీ హయాంలోనే నిర్మించినవేనని కేంద్రం పేర్కొంది.

ప్రభుత్వ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక : ఎమ్మెల్యే చిరుమర్తి

నల్లగొండ, డిసెంబర్ 13: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నియోజకవర్గంలోని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షుడు గోలి బిక్షమయ్య ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రాల్లో జరగని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఒక్క తెలంగాణలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అమలు అవుతున్నాయని అన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ , రజకులు కులదైవం మడివాల దేవాలయం నిర్మాణానికి తనవంతు సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు .

మధ్యప్రదేశ్‌లోని భోపాల్ జరిగిన కబడ్డీ పోటీలో ద్వితీయ స్థానం సాధించిన నార్కట్ పల్లి క్రీడాకారులను ఎమ్మెల్యే చిరుమర్తి అభినందించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు.

హిందూ మహాసముద్రంలో నీలి ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తీసుకున్న చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13కేంద్ర భూ శాస్త్ర మంత్రిత్వ శాఖ డీప్ ఓషన్ మిషన్‌ను (డీవోఎం) ప్రారంభించింది.సముద్ర గర్భ సాంకేతికత అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే, వివిధ మంత్రిత్వ శాఖలు, వివిధ అంశాలతో ముడిపడిన కార్యక్రమం ఇది. సముద్రంలో 6000 మీటర్ల లోతుకు వెళ్లగలిగే మానవ సహిత సబ్‌మెర్సిబుల్‌ను రూపొందించడం, సముద్ర గర్భంలో తవ్వకం సాంకేతికతలు, సముద్ర గర్భంలో ఖనిజ వనరులు, సముద్ర జీవ వైవిధ్యం అన్వేషణ, సముద్రంలో అన్వేషణ కోసం పరిశోధన నౌకను కొనుగోలు చేయడం, సముద్ర వాతావరణ మార్పుల సలహా సేవల అభివృద్ధి, సముద్ర గర్భ పరిశీలనలు, సముద్ర జీవశాస్త్రంలో సామర్థ్య నిర్మాణం వంటివి కూడా దీనిలో భాగం. హిందూ మహాసముద్రంలో నీలి ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడానికి డీప్ ఓషన్ మిషన్ కార్యకలాపాలు సాయపడతాయి.

ఇంధన సామర్థ్య నది సర్వే డ్రిఫ్టర్ డ్రోన్ (స్వతంత్రంగా వ్యవహరించగల సర్వే డ్రోన్) రూపకల్పనకు సంబంధించిన పనిని ఇండియన్ మారిటైమ్ విశ్వవిద్యాలయానికి (ఐఎంయూ) దేశీయ జలమార్గాల అధీకృత సంస్థ కట్టబెట్టింది. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.21.94 లక్షలు. ఇప్పటి వరకు రూ.14.47 లక్షలు విడుదలయ్యాయి.

ఈ సమాచారాన్ని లిఖితపూర్వక సమాధానం రూపంలో కేంద్ర ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల శాఖ మంత్రి శ్రీ శర్వానంద సోనోవాల్ రాజ్యసభకు సమర్పించారు.

రక్షణ శాఖ మంత్రి పార్లమెంట్‌లో చేసిన ప్రకటన అనువాదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటు ఉభయ సభల్లో డిసెంబర్ 13, 2022న చేసిన ప్రకటన అనువాదం ఇది:

అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లోని మన సరిహద్దులో 09 డిసెంబర్ 2022న జరిగిన సంఘటన వివరాలను ఈ సభకు తెలియజేస్తున్నాను.

09 డిసెంబర్ 2022న, చైనా పీఎల్ఏ దళాలు తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్త్సే ప్రాంతంలో ఎల్ఏసీని దాటి వచ్చి ప్రస్తుత స్థితిని ఏకపక్షంగా మార్చేందుకు ప్రయత్నించాయి. చైనా ప్రయత్నాన్ని మన సైనికులు దృఢంగా ఎదుర్కొన్నారు. దీంతో పరిస్థితి ముఖాముఖి భౌతిక ఘర్షణకు దారితీసింది. మన భూభాగంలోకి పీఎల్ఏ రాకుండా భారత సైన్యం ధైర్యంగా నిరోధించింది. వారి పోస్టులకు తిరిగి వెళ్లాలే చేసింది. ఈ తోపులాటలో ఇరువైపులా కొంతమంది సైనికులకు గాయాలయ్యాయి. మన వైపు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు, తీవ్రమైన గాయాలు కూడా కాలేదు.

భారత సైనిక కమాండర్లు సకాలంలో జోక్యం చేసుకోవడంతో పీఎల్ఏ సైనికులు తమ పోస్టులకు తిరిగి వెళ్లారు. ఈ సంఘటన తర్వాత, ఆ ప్రాంత స్థానిక కమాండర్ 11 డిసెంబర్ 2022న చైనా సైనిక అధికారులతో సమావేశం నిర్వహించారు. దుందుడుకు చర్యలను మానుకోవాలని, సరిహద్దు ప్రాంతంలో శాంతిని, ప్రశాంతతను కాపాడాలని చైనా పక్షాన్ని కోరారు. దౌత్య మార్గం ద్వారా కూడా ఈ సమస్యను చైనా దృష్టికి తీసుకువెళ్లాం.

మన బలగాలు మన ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి కట్టుబడి ఉన్నాయి, మన భూ భాగాన్ని ఆక్రమించడానికి చేసే ఏ ప్రయత్నాన్నైనా అడ్డుకుంటూనే ఉంటాని ఈ సభకు నేను హామీ ఇస్తున్నా. మన సైనికుల ధైర్యసాహసాలకు ఈ సభ మొత్తం మద్దతుగా నిలుస్తుందని విశ్వసిస్తున్నా. జై హింద్".

ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

శ్రీ త్యాగరాయగానసభ



ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు

శ్రీ దాస్యం సేనాధిపతి గారు

రచించిన

ఇప్పుడిప్పుడే...

కవితా సంపుటి ఆవిష్కరణ

ఆదివారం 18-12-2022, ఉ॥ 10 గంటలకు

కళా సుబ్బారావు కళావేదిక

శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్.

ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణ, ఐ.ఏ.ఎస్.(ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు

అధ్యక్షులు : శ్రీ బైస దేవదాస్, సంపాదకులు నేటినిజం పత్రిక

ప్రత్యేక అతిథి : శ్రీ కళా జనార్దనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

విశిష్ట అతిథులు : డా॥ అమ్మంగి వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, తొలి కాళోజీ పురస్కార గ్రహీత

ఆచార్య కడారు వీరారెడ్డి, ప్రముఖ కవి పూర్వ ఉపకులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం

గౌరవ అతిథి-పుస్తక పరిచయం : శ్రీ మౌనశ్రీ మల్లిక్ ప్రముఖ కవి, సినీ గేయ రచయిత

కృతి స్వీకర్త : శ్రీమతి దాస్యం గీతారాణి

డా॥ ఆర్. ప్రభాకరరావు, I.P.S. (Retd.) అధ్యక్షులు, కిన్నెర

మద్దాళి రఘురామ్ కార్యదర్శి, కిన్నెర

కళాశారద కార్యదర్శి, త్యాగరాయగానసభ

మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి అనుసరణీయం

-మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా అర్షద్ అలీ ఖాస్మి సందేశం

కరీంనగర్, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవాళికి ఆదర్శమని, ప్రవక్త జీవితాన్ని ముస్లింలు మనసా, వాచా, కర్మణా అనుసరించినప్పుడే ఇహ, పరలోక జీవితానికి సార్థకత లభించినట్లు అవుతుందని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్ నబువ్వత్మే ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా అర్షద్ అలీ ఖాస్మి సందేశం ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామంలో మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్ ప్రిన్సిపాల్ ముఫ్తీ మహమ్మద్ ఘియాజ్ మోహియోద్దీన్ నేతృత్వంలో జల్సా సిరతున్నబి ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా మౌలానా అర్షద్ అలీ మాట్లాడుతూ ద్వేషించిన వారిని ప్రేమించడం, తిట్టిన వారిని దీవించడం, శత్రువును క్షమించడం తప్ప మరొకటి తెలియకపోవడం, మానవ జాతిని సాఫల్య శిఖరాలకు చేర్చడానికి అహర్నిశలు శ్రమించడం వంటివి కేవలం ప్రవక్తల్లో కనిపించే లక్షణాలు అని అన్నారు. మానవ సమాజంలో ఆనందం సంతోషం పరస్పర ప్రేమానురాగాలు వికసించాలంటే ప్రతి ఒక్కరూ స్నేహ ధర్మాన్ని అవలంబించాలని స్నేహ సౌభ్రాతృత్వాలే మంచి సమాజానికి పునాదిరాళ్లని ఇతరుల పట్ల ప్రేమ స్నేహభావం లేని వారిలో మంచితనం మానవత్వం ఉండవని ప్రజలకు దూరంగా ఉండేవారు దౌర్భాగ్యులని అంతిమ మహా ప్రవక్త తెలిపారని చెప్పారు. దురదృష్టవంతులు, దౌర్భాగ్యులు అంటే డబ్బు హోదా పెద్ద భవనాలు సంపద లేని వారు కాదని, స్నేహితులు లేని వారే అసలైన దురదృష్టవంతులని ఆయన చెప్పాన్నారు. శరీరంలో ఒక అవయవానికి గాయమైతే మిగతా అవయవాలన్నీ ఆ బాధలో పాలుపంచుకుంటాయని, ఇది శరీర ధర్మమని అలాగే ఒక స్నేహితుడికి ఏదైనా కష్టం వచ్చినా లేదా ఏదైనా జబ్బు చేసిన వెంటనే స్పందించాలని, వెళ్లి పరామర్శించాలని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని, వారి కష్టసుఖాలను దూరం చేయడానికి చేతనైన, చేయగలిగిన సహాయం తప్పకుండా చేయాలని ఇది స్నేహ ధర్మం అని మహాప్రవక్త సల్లం సెలవిచ్చారని చెప్పారు. మౌలానా అబ్దుల్ మస్తాన్ నద్వి మాట్లాడుతూ నేడు ఖాదీయానీలు ముస్లింల వేషధారణలో పల్లెల్లోని గ్రామీణ అమాయక ముస్లింలను మోసం చేస్తున్నారని, ఖాదియానిలో ముస్లింలు కారని వాళ్లు అల్లాహ్ అవిశ్వాసులని కాఫీర్లని స్పష్టం చేశారు. వారి వెబ్‌సైట్లు, కుట్రలో గ్రామీణ ముస్లింలు సమిదలు కావద్దని పిలుపునిచ్చారు. అహ్మదీయ జమాత్ ఖాదియాని వర్గం వాళ్లు పల్లెలు గ్రామాలకు వస్తే వారిని తరిమి కొట్టాలని, వారి నుంచి ముస్లింలకు ముప్పు పొంచి ఉందని, తమను తాము రక్షించుకునేందుకు జాగ్రత్తగా ఉండాలన్నారు. మిర్జా గులాం అహ్మద్ ఖాధియాని అనే వ్యక్తి చివరి ప్రవక్త అని ఎవరైనా ప్రచారం చేసినట్లయితే తక్షణమే 9346355306 అనే నెంబర్కు సమాచారం అందించాలని కోరారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తుర్కకాశ ముస్లింలపై అధ్యయనం చేస్తూ, జీవితాల్లో ఇస్లాం వెలుగులు నింపేందుకు కరీంనగర్ కు చెందిన ప్రముఖ మత గురువు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యకర్తలు హాఫిజ్ అహ్మద్ నియాజి, కలీం షరీఫ్, అహ్మద్, ముకర్రం, మజీద్ అధ్యక్షుడు రహీముద్దీన్, ఫరీద్, ఇమ్రాన్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ ప్రస్థానం చరిత్ర అవుతుంది.. జనసేన గెలవడం ఖాయం.. నాగబాబు

అమరావతి: డిసెంబర్ 13:జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రస్థానం చరిత్ర అవుతుందన్నారు నటుడు ..జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు.. కొణిదెల నాగబాబు . సోషల్ మీడియాలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు నాగబాబు. బీఎస్పీ వ్యవస్థాపకుడు, దివంగత నేత కాన్షీరామ్ చేసిన వ్యాఖ్యలను నాగబాబు ట్విట్టర్ లో ప్రస్తావించారు. మా శత్రువు ఎంత బలవంతుడోననే భయం మాకు లేదు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మేం ఎవరికోసమైతే పోరాడుతున్నామో వారే మా శత్రువుకు రక్షణ కవచంలా మారారు. లేకుంటే ఈ యుద్ధంలో ఎప్పుడో గెలిచి విజయధంకా మోగించి ఉండేవాళ్లం అని పేర్కొన్నారు. చరిత్ర కూడా ఇదే చెబుతోందని, 2019 ఎన్నికల్లోనూ ఇలాగే జరిగిందని నాగబాబు వెల్లడించారు. కానీ 2024లో అలా ఉండదని స్పష్టం చేశారు. ఎందుకంటే, విప్లవం వస్తోందన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి ఆదర్శంగా నిలవాలి : మంత్రి కొప్పుల

కరీంనగర్, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో మంగళవారం మంత్రి పర్యటించి కుట్టుమిషన్లు, చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించి ఆర్థికంగా, ఆత్మస్థైర్యం కల్పించామని అన్నారు

నేర్చుకున్న వృత్తిలో మరింత నైపుణ్యత సాధించాలని సూచించారు. జిల్లాలోని మూడు నియోజవర్గాల్లోని 259 మందికి దళిత బంధు యూనిట్లను అందజేశామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా దళిత బంధును అమలు చేస్తున్నామని వెల్లడించారు. రానున్న ఏడెండ్లలో రాష్ట్రంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో రైతులు సంతోషంతో ఉండడానికి తెలంగాణ ప్రభుత్వమే కారణమని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో పేదలకు అతి తక్కువగా పెన్షన్లు అందుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ , ఆర్డీవో వెంకట మాధవ రావు, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చుక్కా రెడ్డి, సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మీడియా అకాడమీ చైర్మన్ జన్మదిన వేడుకలు

-జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న అల్లం నారాయణ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): మీడియా అకాడమీ చైర్మన్, టీయూడబ్ల్యూజే (ఊ-143) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సారథి అల్లం నారాయణ జన్మదిన వేడుకలను వేములవాడ జర్నలిస్టులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అక్షర సేనాని, జర్నలిస్టుల పక్షపాతి అల్లం నారాయణ నిండునూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ లో జరిగిన అల్లం నారాయణ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న అల్లం నారాయణ సేవలను కొనియాడారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఎనలేని సేవలను అందిస్తున్నామన్నారు. కోవిడ్ బారిన పడిన జర్నలిస్టులకు,వివిధ కారణాల చేత మృత్యువాతకు గురైన జర్నలిస్టుల కుటుంబాలకు, అనారోగ్యంతో జర్నలిస్టు వృత్తికి దూరమైన విలేకరులకు, ప్రమాదాల్లో తీవ్ర గాయాల పాలైన జర్నలిస్టులకు సుమారు 10 కోట్ల రూపాయల నిధిని కేటాయించిన ఘనత అల్లం నారాయణకు దక్కిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో భారతదేశానికే ఆదర్శంగా తెలంగాణ మీడియా అకాడమీ నీ అల్లం నారాయణ నిలపడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టుల పక్షపాతిగా నిలుస్తూ సుమారు 60 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పాషా తాహేర్, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, జిల్లా రమేష్, కొత్త్వాల్ శ్రీనివాస్, అబ్బగోని రవీందర్, జితేందర్, ప్రవీణ్, సందీప్, ప్రదీప్, రజనీకాంత్, శ్రీకాంత్, జగన్, ప్రశాంత్ లతోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా.. 9 మందికి గాయాలు

నల్లగొండ , డిసెంబర్ 13: ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తాపడి.. తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్తోంది. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో వట్టిమర్తి స్టేజి వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి బోల్తాపడింది.

ఈ సంఘటనలో డ్రైవర్‌తోపాటు మరో ఎనిమిది మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న చిట్యాల పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి సమీపంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు.

గూగుల్‌లో మాస్ లేఆఫ్స్‌పై సుందర్ పిచాయ్ సంకేతాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13మెటా, అమెజాన్, ట్విట్టర్‌ల బాటలోనే సెర్చింజన్ దిగ్గజం గూగుల్ సైతం మాస్ లేఆఫ్స్‌కు తెగబడవచ్చని టెకీల్లో గుబులు రేగుతోంది. లేఆఫ్స్ తప్పవని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సంకేతాలు పంపడంతో ఏ క్షణాన ఉద్యోగం ఊడుతుందోననే అభద్రత ఉద్యోగులను వెంటాడుతోంది. రాబోయే వారాల్లో 10,000 మంది ఉద్యోగులను గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ తొలగిస్తుందనే వార్తలు కలకలం రేపాయి.

గత వారం జరిగిన గూగుల్ ఉద్యోగుల భేటీలో సీఈఓ సుందర్ పిచాయ్ లేఆఫ్స్ తప్పవనే బాంబు పేల్చడంతో దీనిపై వివరణ కోరిన ఉద్యోగులకు ఆయన భవిష్యత్‌ను ఊహించడం కష్టమని వ్యాఖ్యానించారు. ముందుచూపుతో తాను ఎలాంటి హామీలు ఇవ్వలేనని పిచాయ్ చెప్పడం కూడా కొలువుల కోత తప్పదనే సంకేతాలు పంపుతోంది. గతంలోనూ లేఆఫ్స్‌పై కంపెనీ సంకేతాలు పంపుతూనే ఉంది. ఏడాది చివరిలోగా ఉద్యోగులు తమ పనితీరు పెంచుకోవాలని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ గతంలోనే సిబ్బందిని హెచ్చరించారు.

కీలక రోల్స్ మినహా హైరింగ్‌ను నిలిపివేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. మరోవైపు గ్రాడ్ అనే న్యూ పెర్ఫామెన్స్ టూల్‌ను ప్రవేశపెట్టేందుకు కంపెనీ ప్రయత్నాలు చేపట్టడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇవన్నీ లేఆఫ్స్‌లో భాగంగా వడపోతల కోసమేనని టెకీలు పేర్కొంటున్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లో ట్విట్టర్ పగ్గాలను ఎలన్ మస్క్ చేపట్టినప్పటి నుంచి సిలికాన్‌వ్యాలీలో లేఆఫ్స్ ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. ట్విట్టర్, అమెజాన్, మెటా సహా పలు టెక్ కంపెనీలు వందల మంది ఉద్యోగులను తొలగించగా స్టార్టప్‌లు సైతం లేఆఫ్స్ బాటపట్టాయి. తాజాగా సేల్స్‌ఫోర్స్, అడోబ్ కంపెనీలు పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి.

బీజేపీకి గాలి జనార్దన్ రెడ్డి ఝలక్..కొత్త పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు..

విజయవాడ డిసెంబర్ 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):సొంత పార్టీ బీజేపీకి ఝలక్ ఇస్తూ ఒక కొత్త పార్టీ ఏర్పాటుకు గాలి జనార్దన్ రెడ్డి శ్రీకారం చుడుతున్నారని సమాచారం. కళ్యాణ రాజ్య ప్రగతి పక్ష పేరుతో పార్టీ ప్రారంభించేందుకు జనార్దన్ రెడ్డి సిద్ధమైనట్లు వార్తలు హల్చల్ చేస్తున్నాయి. త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలసి పార్టీ ఏర్పాటుపై చర్చిస్తారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించి కార్యాచరణను గాలి జనార్దన్ రెడ్డి సిద్దం చేసుకున్నటు చెబుతున్నారు.గాలి జనార్దన్ రెడ్డికి ఉన్న పలుకుబడి డబ్బుతో కర్ణాటకలో దాదాపు 20 అసెంబ్లీ స్థానాలను ప్రభావితం చేయగలరని చెప్పుకుంటున్నారు. నిజంగా గాలి జనార్దన్ రెడ్డి కొత్త పార్టీ పెట్టబోతున్నారా..లేదా అనేది అధికారికంగా తెలియాల్సి ఉంది. ఇంతవరకు గాలి జనార్దన్ రెడ్డి వైపు నుంచి కొత్త పార్టీ పై ఇంకా ఏ సమాచారం వెల్లడి కాలేదు.ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) పేరుతో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక సరిహద్దుల్లో నిర్దేశించిన పరిమితికి మించి ఇనుప ఖనిజాన్ని తవ్వేసి వందల కోట్ల రూపాయలు ఆక్రమించినట్టు గాలి జనార్దన్రెడ్డిపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అధికారులను బెదిరించడం లంచాలు ఇవ్వజూపడం పన్నులు ఎగ్గొట్టడం వంటి పలు కేసుల్లో గాలి జనార్దన్ రెడ్డి జైలుపాలు కూడా అయ్యారు. రెండేళ్లకు పైగానే జైలులో ఉన్నారు.గతంలో కర్ణాటకలోని బళ్లారి జిల్లాతోపాటు రాయచూరు తదితర జిల్లాలను కూడా తన కనుసైగతో శాసించారు.. గాలి జనార్దన్రెడ్డి ఆయన సోదరుడు గాలి సోమశేఖరరెడ్డి. ఆ తర్వాత ఓఎంసీ వ్యవహారంలో గాలి జనార్దన్ రెడ్డి నాటి బీజేపీ ప్రభుత్వంలో మంత్రి పదవిని కూడా పోగొట్టుకుని జైలుపాలయ్యారు.కాగా ప్రస్తుతం బెయిల్ పై ఉన్న గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలో కొత్త పార్టీని పెట్టబోతున్నారని వార్తలు వస్తున్నాయి. తాము ప్రస్తుతం బీజేపీ తమకు అనుకున్నంతగా న్యాయం చేయలేదనే భావనలో గాలి జనార్దన్ రెడ్డి ఉన్నట్టు తెలుస్తుంది.

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం

మెదక్, డిసెంబర్ 13 నేటినిజం ప్రతినిధి):ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయమని, 2030 నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రతిల ఎయిడ్స్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ రిసోర్స్ పర్సన్ టి. ఎన్.స్వామి అన్నారు. మంగళవారం నెహ్రూ యువ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో మెదక్ లోని స్థానిక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ రిసోర్స్ పర్సన్ స్వామి మాట్లాడుతూ ఎయిడ్స్‌కు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకోవడం, నివారించడం, పరిష్కరించడంలో ఎయిడ్స్ విద్య యొక్క ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా గుర్తించబడినదని అన్నారు. ఎయిడ్స్ విద్యను వ్యాప్తి చేయడానికి ముఖ్యమైన కారణం కళంకం, వివక్షను తగ్గించడమని అన్నారు. ఊఎఎ పాజిటివ్ వ్యక్తులు ఇళ్లను వదిలి వెళ్ళవలసి వస్తుందని , సానుకూల వ్యక్తుల పట్ల వివక్ష చూపడం వల్ల ంఎఆ మహమ్మారి వ్యాప్తి చెందడానికి అవకాశంఉంటుందని అన్నారు. ఊఎఎ కోసం పరీక్షించబడతారేమోనని భయపడితే, ఆపై వారు తెలియకుండానే మరొకరికి సంక్రమిచే అవకాశముందని అందువల్ల హెచ్ఐవి/ఎయిడ్స్ ఉన్న వారు తమను తాము ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవాలన్నారు. ఎయిడ్స్ పైన అవగాహన విద్య అనేది హై రిస్క్ గ్రూప్లకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకోని అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,తమ తమ గ్రామాలలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని స్వామి అన్నారు. గ్రామీణ యువత వీటి పైన అవగాహన, నివారణ, నిర్మూలన విషయాలు తెలుసుకోవాలని, ఈ మహమ్మారిని తరిమి కొట్టడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా అధికారి రంజిత్ రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ అధికారి డాక్టర్ :నవీన్ తిఇఇఇ కౌన్సిలర్లు గోపి, రాజేశ్వర్ డిగ్రీ కళాశాల అంజయ్య, జి రాజు యువజన శాఖ కార్యాలయ సిబ్బంది, యూత్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు భూషణ్,యువజన సంఘ ప్రతినిధులు బాయికాడి లక్ష్మణ్, వాలంటరీలు రవి, అజయ్,సాయి ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

సత్యవతి రాథోడ్‌ను కలిసిన మల్లిబాబు యాదవ్

ఖమ్మం, డిసెంబర్ 13 (నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలంలోని కెసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన నూతన పంచాయతీలకు భవన నిర్మాణాలు, ఐసిడిఎస్ సమగ్ర భవనాలు, అంతర్గత రోడ్లు బీటీ రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు విషయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ను మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కలిసి కోరడం జరిగింది. రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ సమగ్ర అభివృద్ధి పథకం ద్వారా నిధులు మంజూరు చేయుటకు హామీ ఇచ్చారని, టిఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం గురించి చర్చించడం జరిగిందని, కెసిఆర్ నాయకత్వంలో వర్గాలకతీతంగా మనమంతా కలిసికట్టుగా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించినట్లుగా మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్ రెడ్డి, కేలోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లేఆఫ్స్ ప్రకంపనల మధ్య హైరింగ్ ఆశలు : 5000 మందిని రిక్రూట్ చేసుకోనున్న మెక్‌డొనాల్డ్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 ఆర్థిక మాంద్య భయాలు, ఆర్థిక మందగమనంతో ప్రపంచవ్యాప్తంగా పలు కంపెనీలు మాస్ లేఆఫ్స్‌కు తెగబడుతుంటే బర్గర్ దిగ్గజం మెక్‌డొనాల్డ్ భారత్‌లో 5000 మందిని నియమించుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.

2025 నాటికి భారత్‌లో తమ ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేస్తామని మెక్‌డొనాల్డ్ ఇండియా వెల్లడించింది. 2025 నాటికి ఉత్తర, తూర్పు ప్రాంతంలో అవుట్‌లెట్ల సంఖ్యను 300కు పెంచాలని యోచిస్తోంది. విస్తరణ ప్రణాళికలో భాగంగా మెక్‌డొనాల్డ్ గువహాటిలో అతిపెద్ద రెస్టారెంట్‌ను ప్రారంభించింది.

6700 చదరపు గజాల విస్తీర్ణంలో ఒకే సమయంలో 220 మందికి ఆతిథ్యం ఇచ్చేలా ఈ రెస్టారెంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. రాబోయే మూడేండ్లలో ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేసేందుకు కసరత్తు సాగిస్తున్నామని మెక్‌డొనాల్డ్ ఇండియా ఎండీ రాజీవ్ రంజన్ తెలిపారు. ప్రస్తుతం తమ వద్ద 5000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, మూడేండ్లలో ఈ సంఖ్య రెట్టింపు చేస్తామని చెప్పారు.

ఆర్మీలో చేరుతున్న బీటీఎస్ సభ్యుడు.. వీడ్కోలు పలికి సెల్ఫీ దిగిన టీమ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 ఏడుగురు సభ్యుల కొరియన్ బాయ్ బ్యాండ్ బీటీఎస్ (బ్యాంగ్‌టన్ బాయ్స్) ఎంత పాపులరో తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఈ బ్యాండ్‌కు అభిమానులు ఉన్నారు. పాటలతో ఫ్యాన్స్‌ను అలరించిన ఈ బృందంలోని జిన్ ప్రస్తుతం దేశ సేవలో భాగం కానున్నాడు. అతను ఈరోజు దక్షిణ కొరియా సైన్యంలో చేరాడు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు అతడికి వీడ్కోలు పలికి చివరగా సెల్ఫీ దిగారు. ఆ ఫొటోను బీటీఎస్ ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఆ ఫొటో కింద 'సోదరా.. క్షేమంగా తిరిగి రా' అంటూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. దాంతో ఆ ఫొటో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. దక్షిణ కొరియాలోని పౌరులు విధిగా సైన్యంలో చేరాలనే నియమం ఉంది. దాంతో, జిన్ ఆర్మీలో 18 నెలలు పనిచేయనున్నాడు. మరో విషయం ఏంటంటే.. మిగిలిన ఆరుగురు సభ్యులు కూడా 2025లోపు సైన్యంలో చేరనున్నారు.

జిన్ పూర్తి పేరు కిమ్ సియోక్ జిన్. సైన్యంలో చేరడానికి సిద్ధమైన జిన్ చిన్నగా జుట్టు కత్తిరించుకున్నాడు. చిన్న జుట్టుతో ఉన్న ఫొటోలను ఫ్యాన్ పేజీలో పోస్ట్ చేశాడు. యెన్‌చియాన్‌లోని సైనికుల నియామక, శిక్షణ కేంద్రంలో జిన్ ఐదు వారాలు ట్రైనింగ్ తీసుకుంటాడు. ఆ తర్వాత అతను సైనికుడిగా విధులు నిర్వహిస్తాడు అని దక్షిణ కొరియాకు చెందిన వార్తా సంస్థ యొన్‌హప్ తెలిపింది. తాను డిసెంబర్ 13వ తేదీన సైన్యంలో చేరుతున్నట్టు నవంబర్ నెలలో జిన్ ప్రకటించాడు. ఇదే విషయాన్ని బీటీఎస్‌కు చెందిన బిగ్ హిట్ మ్యూజిక్ వెల్లడించింది. ది ఆస్ట్రోనాట్ అనే పాటతో ఈ యంగ్‌స్టర్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నాడు.

టాటా గ్రూప్ ఆధ్వర్యంలో 100 యాపిల్ స్టోర్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13టాటా గ్రూప్‌కు చెందిన ఇన్ఫినిటీ రిటైల్ దేశంలో వంద యాపిల్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లను ఏర్పాటు చేయనుంది. ఈ స్టోర్లలో కేవలం యాపిల్ ఉత్పత్తులను మాత్రమే విక్రయిస్తారు. ఈ మేరకు ఇన్ఫినిటీతో యాపిల్ కంపెనీ ఒప్పందం చేసుకుంది. ఇన్ఫినిటీ ఇప్పటికే క్రోమా పేరుతో ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మే రిటైల్ స్టోర్లను నిర్వహిస్తోంది. టాటాకు చెందిన హోసూర్ ఎలక్ట్రానిక్స్ ప్లాంట్‌లో యాపిల్ ఐ ఫోన్‌కు చెందిన కంపోనెంట్స్‌ను తయారు చేస్తున్నారు. ఒప్పందం ప్రకారం యాపిల్ ఫ్రాంచైజీ భాగస్వామిగా టాటా గ్రూప్ మారుతుంది.

దేశవ్యాప్తంగా వంద రిటైల్ స్టోర్స్‌ను ఇన్ఫినిటీ ఏర్పాటు చేయనుంది. ఇవి రీసెల్లర్ కేంద్రాలుగా కూడా పని చేయనున్నాయి. యాపిల్ కంపెనీ ఇప్పటికే మన దేశంలో ప్రీమియం రీసెల్లర్ కేంద్రాలను నిర్వహిస్తోంది.టాటా గ్రూప్ ఇన్ఫినిటీ ప్రారంభించనున్న ఈ కేంద్రాల్లో యాపిల్ ఐప్యాడ్‌లు, ఐఫోన్లు, యాపిల్ వాచ్‌లు విక్రయిస్తారు.

రికార్డ్ స్థాయిలో ఎగుమతులు మన దేశం నుంచి ఐ ఫోన్ ఎగుమతులు రికార్డ్ స్థాయిలో జరిగాయి. ఈ సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ కాలంలో మన దేశం నుంచి 20 వేల కోట్ల విలువైన ఐఫోన్లను ఎగుమతి చేశారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సహకాలతో దీన్ని సాధించారు. మన దేశంలో యాపిల్ ఐ ఫోన్ల కాంట్రాక్ట్ తయారీ సంస్థలు ఉన్నాయి. చైనాలో కోవిడ్ మూలంగా తలెత్తిన ఇబ్బందులతో ఫ్యాక్స్‌కాన్ కంపెనీలు ఉత్పత్తికి అటాంకాలు ఎదురవుతున్నాయి. దీంతో మన దేశంలో కంపెనీ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంది. మన దేశం నుంచి ఈ స్థాయిలో ఐఫోన్ల ఎగుమతులు జరగడం ఇదే మొదటిసారి.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM-XII ADDL. CHIEF JUDGE C.C.C. AT SECUNDERABAD

O.P. NO.545 OF 2021

Between:

Smt. Yellakonda Sabitha & Another

.....Petitioners

And

B. Srinivasulu & Others

..Respondents

To

R-2, M/s. Padma Sri Travels, Rep. by Pothuganti Padma, Aged about: Major, Occ: Business, R/o. 2-1-479/3/3, F.No.002, Street No. 7, Sailalitha Apartments, Nallakunta, Hyd, T.S-17.

R-4 Beemani Maheshwari, D/o. B. Satyanarayana, Aged about: 28 years, Occ: Pvt. Employeem H.No. 2-40, Seri LIngampally, near Darga, Old L